పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

## గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబాకు ప్రత్యేక పూజలు





ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైసిపి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్

**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 10 :** గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని, దర్శించుకున్నారు. జీవీఎంసీ 97వ వార్డ్ శ్రమశక్తినగర్లో గల షిర్డీ సాయి బాబా మందిరంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో సతీసమేతంగా మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ శిరీష దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 97వ వార్డు అధ్యక్షులు మెంతి మహేష్, గుడి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వం

- ఆడ,మగ అన్న తేడా లేకుండా పిల్లలను సమానంగా చూడాలి
- పేరెంట్స్, టీచర్స్ మెగా ఆత్మీయ సమావేశంలో హెూం మంత్రి వంగలపూడి అనిత



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,అనకాపల్లి, జూలై 10 :** ప్రతి మనిషి జీవితంలో ఉన్నత శిఖరాలు చేరు కోవాలని ఆలోచన ఉంటాది కనుక ఆ ఆలోచన కనుగొనంగా చేరుకోవాలంటే చదువు చాలా అవసరమని, ఆ చదువులు తల్లిని గౌరవించిన ప్పుడు అనుకునేది సాధించగలమని అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పెద్దపేట వే సిందని రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వ హణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నా రు. గురువారం ఉదయం నక్కపల్లి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో జరిగిన తల్లిదం డ్రుల ఉపాధ్యాయుల మెగా ఆత్మీయ సమావే శంలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలకు వచ్చిన హెూం మంత్రి వంగలపూడి అనిత కు అధ్యాపకులు, విద్యార్థు లు, తల్లిదండ్రులు ఘనంగా స్వాగతం పలికా రు.పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులను మంత్రి స్వయంగా సన్మానించారు. అనంతరం తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మంత్రి అనిత మా ట్లాడుతూ నేటి విద్యా విధానం లో అనేకమైన సంస్కరణలు తీసుకొచ్చారంటే దానికి ప్రధాన కారణం కూటమి ప్రభుత్వమేనని ఆ బాటలో రాష్ట్ర విద్యా మంత్రి నారా లోకేష్ విశేషమైన కృషితో రాష్ట్రంలో ఎన్నడు చూడను ఫలితాల ను చూడగలిగామని అన్నారు. కనిపించే దేవత అమ్మ అని, అమ్మను ప్రతీఒక్కరూ గౌరవించాల న్నారు. మా నాన్న ఇచ్చిన ఆస్తి చదువేనని, అదే చదువు రాజకీయాల్లోకి పెట్టుబడి అయిందని సంతోషంతో చెప్పారు. ఆ విధంగా ఈనాడు పేద ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కలిగిందని అన్నారు. ప్రైవేటు పాఠశాలల నుండి పిల్లలు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని, ఒకప్పుడు పెరెంట్-టీచర్స్ మీటింగ్స్ ప్రైవేటు పాఠశాలలకే పరిమితమయ్యేవని, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో జరుగుతున్నాయని చెప్పారు. విద్యకు ఎన్డీయే ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యం వాడుతున్నామన్నారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నా యని,ఎన్డియే ప్రభుత్వం గంజాయి పై ఉక్కుపా దం మోపుతుందని, గంజాయి కేసుల్లో పట్టుబ డిన వారికి సంక్షేమ పథకాలు రద్దు చేస్తున్నా మని ఘాటుగా చెప్పారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దాం అని పిలుపునిచ్చారు. పిల్లలు సామాజిక మాధ్యమాలను జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. తప్పుడు పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఆడ, మగ అన్న తేడా లేకుండా పిల్లలను సమానంగా చూడాలని, వారి నడవడికపై తల్లిదండ్రులు నిత్యం శ్రద్ధ వహిం చాలని హెూం మంత్రి అనిత తల్లిదండ్రులకు సూచించారు.

ఈ సమావేశంలో నియోజకవర్గం, మండల ప్రత్యేక అధికారులు జిల్లా గ్రామీణ అభివృద్ధి పథక సంచాలకులు కె శచి దేవి, జిల్లా మత్స్యశాఖ అధికారి విజయ, రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్, ఎంపీడీఓ దెందుకూరు సీతారామరాజు, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎంఈఓ కే .నరేష్, డిగ్రీ ,జూనియర్ కళాశాలల ప్రిన్సిపా ల్ శ్రీదేవి, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు విజయ, పాయకరావుపేట ని యోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంక టేష్, పెద్ద ఎత్తున అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జులై 10 :** విశాఖపట్నం జిల్లా గాజువాక ప్రాంతం 67వ వార్డులో గల సాయిరాం నగర్ లో స్వామి విద్యానికేతన్ హై స్కూల్ నందు మెగా పిటిఎం- 2.%ా% ఉదయం 9 గంటలకు స్వాగత కార్యక్రమం తో ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మణ స్వామి పాలూరు అధ్యక్షతన ప్రారంభమైంది..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించే ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా గాజువాక మండల రెవిన్యూ అధికారి బత్తుల శ్రీనివాస , జీవీఎంసీ 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు మరియు గాజువాక మండల్ విద్యాధికారి ఎం సునీత విచ్చేయగా.విశేష అతిథులుగా రాష్ట్ర పౌర హక్కుల సంఘం నాయకులు తుంపాల శ్రీరామ్ మూర్తి, పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి పాలూరు దేవి, నగరంలోని ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు హాజరవ్వగా. ఆహ్వానితు లుగా విశాఖ జిల్లా విశ్రాంతి ఉద్యోగ సంఘం నాయకులు కామ్రేడ్ కే పి కుమార్, విశాఖపట్నం జిల్లాలో బిజెపి నాయకులు బాట శ్రీనివాస్ మరియు గాజువాక మండలం బిజెపి నాయకు లు గుటూరు శంకర్రావు మరియు సాయిరాం నగర్ నాయకులు రాజాన మధు మాస్టర్ హాజర వడం జరిగింది.తల్లిదండ్రులకు నిర్వహించే వివిధ ఆటలు పోటీలలో గెలుపొందిన వారికి పెదగంట్యాడ మండలం ప్రభుత్వ వైద్యాధికారిని డాక్టర్ హేమలత చేతుల మీదుగా బహు మతులు ప్రధానోత్సవం జరిగినట్లు ఈ కార్యక్ర మానికి ప్రభుత్వ ప్రతినిధిగా విట్నెస్ రిజిస్ట్రేషన్ అధికారి గా విచ్చేసిన ఏపీ ఈ డి సి - ఎస్ ఉద్యోగి సింగిరెడ్డి వెంకటరమణ ఆధ్వర్యంలో కార్యక్రమం అంతా జరిగినట్లు స్వామి విద్యాని కేతన్ ఇంచార్జ్ గరిమెళ్ళ పద్మజా పూర్ణ ఆధ్వ ర్యంలో కార్యక్రమం దిగ్విజయంగా జరిగినది. అదేవిధంగా పాఠశాల సంబంధించిన ఎస్ఎంసి సభ్యులు మరియు ఈగలు కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించారు.

ఈ కార్యక్రమంలో గత వారం రోజుల నుండి కార్యక్రమం దిగ్విజయంగా జరగడం కోసం పాఠశాల సిబ్బంది మరియు స్కౌట్స్ మరియు గైడ్స్ ఉపాధ్యాయులు తూర్పాటి సూర్య కుమారి, ఎస్ లక్ష్మి, ఎస్ రూపులత మరియు ఏ లక్ష్మి తో పాటు అనేకమంది పూర్వ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ కృషివలన ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగినట్లు పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మణస్వామి తెలియజేశారు..

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు





సీఎస్ తో వీసీ అనంతరం అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూలై 10 :** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అన్ని చోట్లా ఫాగింగ్ చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్, పాజిటివ్ పబ్లిక్ పెరసప్షన్, రిలయెన్స్ కంప్రెస్డ్ బయోగ్యాస్ యూనిట్లు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, వివిధ సంక్షేమ వసతి గృహాల నిర్వ హణ తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి కె. విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి వర్చువల్ గా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లాకు సంబం ధించిన అంశాలను వివరించారు. వీసీ అనంత రం అధికారులతో మాట్లాడుతూ వివిధ అంశా లపై చేపట్టాల్సిన చర్యల గురించి సూచనలు చేశారు. అన్ని వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పారిశుద్ధ్య చర్యలు పక్కాగా చేపట్టాలని సూచించారు. దోమల నివారణలో భాగంగా వీధులు, ప్రధాన ప్రాంతాలు, వసతి గృహాలు, అపార్ట్మెంట్ల వద్ద క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని చెప్పారు. వసతి గృహ విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు చర్యలు చేపట్టాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య సిబ్బంది వసతి గృహాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించాలని చెప్పారు.వీసీలో ఆయనతో పాటు సీపీఓ కె. శ్రీనివాసరావు, పరిశ్రమల శాఖ జిఎం ఆదిశేషు, డీఎం%ఢ% హెచ్వో పి. జగదీశ్వర రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి కె. రామా రావు, సీఎంవో నరేష్ కుమార్, విభిన్న ప్రతిభా వంతు శాఖ ఏడీ కవిత, జిల్లా మలేరియా నివారణ అధికారిణి తులసి, బీసీ, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎస్.ఎన్.ఎల్ ది
## టవర్ ఉన్న- సిగ్నల్స్ మాత్రం నున్న.



**గుమ్మలక్ష్మీపురం జూలై 10.పెన్ పవర్.** గుమ్మలక్ష్మీపురం మండలం, దుడ్డుఖల్లు పంచాయతీ, దుడ్డుఖల్లు గ్రామంలో నిర్మించిన బి.ఎస్.ఎన్.ఎల్ టవర్,సిగ్నల్స్ లేక బి.ఎస్.ఎన్.ఎల్ వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారని వినియోగదారులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సుమారుగా మూడు నెలలు కావస్తున్నప్పటికీ బి.ఎస్.ఎన్.ఎల్ సిగ్నల్స్ లేక నెట్వర్క్ అందక ఫోన్ కాల్స్ మరియు ఆన్లైన్ సేవలకు అంతరాయం కలుగుతుందని, ప్రజలు మరియు ఉద్యోగస్తులకు చాలా ఇబ్బంది కలుగుతుందని వ్యక్తం చేశారు.అంతేకాకుండా దుడ్డకలు పంచాయతీ కేంద్రంలో సచివాలయం ఉన్నప్పటికీ,సరైన నెట్వర్క్ లేక ప్రజలకు కావలసినటువంటి కొన్ని ముఖ్యమైన ఆన్లైన్ సేవలకు కూడా ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఏర్పడుతుందని వినియోగదారులు వ్యక్తం చేశారు. అందువలన సంబంధిత బి.ఎస్.ఎన్.ఎల్ ఉన్నత అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో సిగ్నల్స్ ఇచ్చే ఏర్పాట్లకు చర్యలు తీసుకుని బి.ఎస్.ఎన్.ఎల్ వినియోగదారులకు మరియు ప్రజలకు,నెట్వర్క్ అంతరాయం కలగకుండా సహకరించగలరని ఈ పత్రిక మూలంగా తెలియజేయడం జరుగుతుంది.

## మామిడి,పొగాకు రైతులు గిట్టు బాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నారని
# అండగా ఉండాలని ప్రయత్నిస్తే ప్రతిపక్షాలను గొంతు నొక్కే ప్రయత్నం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జులై 10 :** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కె.కె.రా జు పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి చిత్తూరు జిల్లా బంగారుపాలెంలో మామిడి రైతులుకు అండగా ఉండాలని మామిడికి గిట్టుబాటు ధర కల్పించాలని వారికి మద్దతుగా నిలువని పర్య టన చేశారనీ కానీ చంద్రబాబు ఆ పర్యటన సజువుగా జరగకుండా ఉండాలని చూసారని 40% ఓట్ షేర్ ఉన్న నాయకుడు బయట స్వే చ్ఛ గా తిరగకుండా అడ్డుపడుతు ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండపడ్డారు..

ఈ ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తుంది అని మరీ ముఖ్యంగా మామిడి,పొగాకు రైతులు గిట్టు బాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నా రని వారికి అండగా ఉండాలని ప్రయత్నిస్తే ప్రతిపక్షాలను గొంతు నొక్కే ప్రయత్నం చేస్తు న్నారని చిత్తూరు జిల్లా బంగారుపాలెం వెళ్ల కుండా జగన్మోహన్ రెడ్డి ని అడ్డుకునే ప్రయత్నం చేసారని అన్నారు ఈ రాష్ట్రంలో వేలాదిగా కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డి వెంట నడవడానికి సిద్ధంగా ఉన్నారని అడుగడుగునా ప్రతిపక్షాన్ని అడ్డుకుంటున్నారని జగన్మోహన్ రెడ్డి పర్యట నను అడ్డుకోవాలని చూస్తే ప్రజలు తిరగబడే రోజులు వస్తాయని అన్నారు.వైస్సార్సీపీ ప్రభు త్వంలో మామిడి రైతులకు గిట్టుబాటు ధర 29 రూపాయలు ఇచ్చాం మరి ఈ కూటమి ప్రభు త్వం ఎందుకు గిట్టుబాటు ధర ఇవ్వలేక పోతుందో సమాధానం చెప్పాలని అన్నారు

నిన్ను ఒక పచ్చ పత్రికల్లో మామిడి పండ్లు సీజన్ అయిపోయిన తర్వాత జగన్మోహన్ రెడ్డి ఎందుకు ఇంత రాద్ధంతం చేస్తున్నాడు అని మెయిన్ హెడ్డింగ్ లో రాశారని మరి మంత్రి అచ్చంనాయుడు జులై 8న కేంద్ర మంత్రులని కలిసి మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఎందుకు కోరారు అని అన్నారు.

నారా లోకేష్ ను ప్రతిరోజు జాకిలెత్తి లేపే బదులు, కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వెళ్లి రాష్ట్రానికి కావలసిన నిధులు తేవచ్చు కదాని ప్రతిరోజు లోకేష్ ను కేంద్ర ప్రభుత్వం పిలుస్తుందని చెప్పే మీరు, మీకు అంత పలుకుబడి ఉంటే ఢిల్లీ వెళ్లి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడువచ్చు కదాని అన్నారు.కావాలని కొన్ని మీడియా సంస్థలు జగన్మోహన్ రెడ్డి గారి పర్యటనను వక్రీకరిస్తు న్నాయి అని అన్నారు జగన్మోహన్ రెడ్డి గారి పర్యాటనకు కనీస భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందిని అన్నారు.రాష్ట్రంలో జగన్ ఎక్కడ పర్యటన చేసిన చంద్రబాబు ప్రభుత్వం ఆ పర్యట ఏదో విధముగా విఘాతం కలిగించి ఆ నెపాన్ని జగన్మోహన్ రెడ్డి గారిపై మోపి పర్యటనను అడ్డుకోవాలని చూస్తుందని అన్నారు కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీ అని పార్టీ పెట్టిన దగ్గర నుంచి ఇప్పటివరకు ఎంత పెద్ద ఎత్తున సమావేశాలు ఏర్పాటు చేశామని సిద్ధం సభలు నిర్వహించాముగాని ఏరోజు కూడా మా కార్యకర్తలు లైన్ దాటలేదని ఏ రోజు ఎటువంటి ప్రమాదలు జరగలేదని ఇది మా పార్టీ యొక్క ట్రాక్ రికార్డు అని అన్నారు.చంద్రబాబు పోలీసు వ్యవస్థను అండం పెట్టుకొని జగన్మోహన్ రెడ్డి గారిని అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఇది రాష్ట్ర ప్రజానికం గమనిస్తుందని అన్నారు

రాష్ట్రంలో గంజాయి పూర్తిగా కనుమరు గయిందని ఈనాడు పత్రిక రాసిందని..ఈనాడు రాసిన రెండు రోజుల్లోనే విశాఖలో సుమారు 1000 కేజీలు గంజాయి దొరికిందని అన్నారు..

కొన్ని పచ్చ పత్రికలు వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం చేస్తుందని తప్పుడు రాతలతో ప్రజల ను మభ్యపెడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ సమ న్వయకర్త మొల్లి అప్పారావు,డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిరెడ్డి, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు పేడాడ రమణి కుమారి, దేవరకొండ మార్కండే యులు,బోణి శివరామకృష్ణ,మారుతి ప్రసాద్ , పార్టీ నాయకులు కరణం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 2.0 మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ కు విశ్లేష స్పందన.




**హుకుంపేట పెన్ పవర్ జూలై 10** రాష్ట్రవ్యాప్తంగా 2.0 మెగాపేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశానికి విశ్లేష స్పందన వచ్చింది. అని పలువురు పేర్కొన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నడూ లేని విధంగా గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశం ఏర్పాటు చేస్తూ వస్తుందని దీనివల్ల విద్యార్థులు తల్లిదండ్రులకు మరియు పాఠశాల ఇబ్బందులకు మంచి అభినవ సంబంధాలు ఏర్పడుతున్నాయని అలాగే విద్యార్థులకు సమస్యలను తల్లిదండ్రులు తెలియజేస్తూ పాఠశాల సిబ్బంది. వారి పనితీరును విద్యార్థి ఒక తల్లిదండ్రులు ప్రత్యక్షంగా తల్లిదండ్రులు వారు పిల్లలు చదువుతున్న పాఠశాలకు వెళ్లి. అన్ని క్షుణంగా తెలుసుకుంటున్నారని విద్యార్థులు కూడా పాఠశాల ఆవరణంలో ఏ విధంగా ఉంటున్నారో తల్లితండ్రులు నేరుగా సిబ్బంది తెలియజేయడంలో కూడా ఈ పేరెంట్స్ మీటింగ్ ఉపయోగకరంగా ఉందని పలువురు విద్యార్థులు తల్లితండ్రులు మరియు సిబ్బంది పేరెంట్స్ 2.0 మీటింగ్స్ ద్వారా తెలియజేశారు.

## మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్. సదస్సులో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించిన డాక్టర్ సౌమ్య.




**హుకుంపేట పెన్ పవర్ జూలై 10:**
మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సదస్సు హుకుంపేట కేంద్రంలో నాలుగు పాఠశాలలో జరగా విద్యార్థులకు గాని వారి తల్లిదండ్రులు గాని ఎటువంటి అనారోగ్య తలెత్తుకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. హుకుంపేటలో ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.
దూర ప్రాంతంలో వచ్చిన తల్లిదండ్రులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను మరియు వారికి కావలసిన మందులు కూడా అందజేశామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది ఏఎన్ఎంలు
ఎం ఎల్ హెచ్ పి లు. హెల్త్ అసిస్టెంట్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 87 వ వార్డులో మెగా పేరెంట్, టీచర్స్ సమావేశం






**గాజువాక పెన్ పవర్ జూలై:**జీవీఎంసీ 87వ వార్డు పరిధి ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశంసారం తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కణితి, వడ్లపూడి, దుగ్గాపూవాణిపాలెం, అప్పికొండ మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఒకే చోట కలిసే ఓ మంచి కార్యక్రమం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు తీసుకున్నారని. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ఆటలు పోటీలు ఏర్పాటు చేసి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు తమ తల్లిదండ్రుల పేరిట మొక్కలు నాటడం జరిగిందని, మొక్కలు నాటిన వారికి గ్రీన్ పాస్పోర్ట్ ఇవ్వడం జరిగింది. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యం చేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సాగి విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, సీనియర్ నాయకులు పావాడ వెంకటరమణమూర్తి, ద్రోణాద్రి అప్పలనాయుడు, కణితి ఈశ్వరరావు,జాన్ రమేష్, కడుపుట్ల శ్రీను, పివిఎన్ మూర్తి, దాలయ్య, ఎస్. కిరణ్,సుందర్ సునీల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోట్నాపల్లి నల్లరాయి దోపిడి పై సీబీఐ దర్యాప్తు వెంటనే చేపట్టాలి.

- కారకులైన అధికారులను కఠినంగా శిక్షించాలి.
- ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్.

**పెన్ పవర్.హుకుంపేట జూలై 10 :**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం 10.07.2025 కొట్నాపల్లి నల్లరాయి క్వారీ అనుమతులు మరియు వాటి నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారు.ప్రలోభాలకు లొంగిపోయిన అధికారులు తప్పుడు నివేదికలు సృష్టించి అనుమతులు మంజూరు చేయించారు.తద్వారా కోట్ల రూపాయలు చేతులు మారాయి. అని ఆయన ఆరోపించారు.
వీటిపై సీబీఐ సమగ్ర విచారణ చేపట్టాలి అని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉప అధ్యక్షులు టి. క్రిష్ణరావు పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేస్తున్నారు.
ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్నాపల్లి లో క్వారీ నిర్మాణం పై పిసా గ్రామ సభ తీర్మానం లేనందున,ఆదివాసీ గిరిజన సంఘం గతంలో తీవ్రస్థాయిలో వ్యతిరేకించినట్లు వారు గుర్తు చేశారు.
అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్,స్థానిక ఐటిడిఎ పి ఓ మరియు సబ్ కలెక్టర్ కల్పించుకొని ఈ క్వారీ ఏర్పాటు అభివృద్ధిలో భాగమని, ఎన్ హెచ్ 516 ఈ. రోడ్డు నిర్మాణం కోసం క్వారీ ఏర్పాటు జరుగుతుందనీ, క్వారీ ప్రభావిత గ్రామల ప్రజలకు,గిరిజన సంఘం నాయకులకు తెలియజేసినట్టు వారు పేర్కొన్నారు.
అప్పటి అధికారులు పరిమితులతో కూడిన అనుమతులు జారీ చేసినట్టు వారు తెలిపారు.
వాటిని ఆసరగా చేసుకొని క్వారి యజమానులు అనుమతులు ముగిసినప్పటికీ అధికారులకు నెలవారీ మామూళ్లు ముట్టజెపి క్వారీ యధావిధిగా నిర్వహిస్తూ ఎత్తున దోపిడికి పాల్పడుతున్నారు.
తక్షణమే సిబిఐ విచారణ జరపాలని లోపాయికార ఒప్పందం కుదుర్చుకోన్న సంబంధిత అధికారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.
క్వారీ ప్రభావిత బాధిత ప్రజలు గత నెల రోజులుగా చేపడుతున్న ఆందోళనలకు ఎట్టకేలకు స్పందించిన
రెవెన్యు అధికారులు తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులుదులుపుకుంటున్నార.క్వారీ శాశ్వతంగా మూసివేయాలి.
క్వారీ వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని రెవెన్యూ అధికారులే ఇప్పించాలి. క్వారీ ఎగ్రిమెంట్ ప్రకారం పంచాయితీకి చెల్లించాల్సిన డబ్బు తక్షణమే చెల్లించాలి.ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘించి నిర్వహించిన అక్రమ మైనింగ్ పై ప్రశ్నించిన బాధితులపైనా,వాటిని నిజాయితీగా భాహ్యప్రపంచానికి తెలిలజేసిన మీడియా ప్రతినిధులు పైనా బనాయించి అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి అని వారు డిమాండ్ చేశారు




# విజయవంతంగా మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0.








**హుకుంపేట పెన్ పవర్ జూలై 10.** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0 హుకుంపేట మండలంలో కూడా ఘనంగా జరిగింది. స్థానిక కేజీబీవీ పాఠశాలలో. ప్రిన్సిపల్ అనిత ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ రాజబాబు మరియు ఎంఈఓ ఈశ్వరరావు. ఏ ఈ సంజీవరావు సిపిడిఓ జి సువర్ణ ఏవో సన్యాసిరావు. తదితరులు ముఖ్య అతిథిగా పాల్గొనగా. విద్యార్థులు వారిని స్వాగతించగా తల్లితండ్రులు ఉపాధ్యాయులు. నడుమ అనేక అంశాలతో మెగా పేరెంట్స్ 2.0 జరిగింది. ఎంపీపీ రాజబాబు మరియు ఎంఈఓ ఈశ్వరరావు విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు అనేక అంశాలను వివరించారు. అలాగే పిల్లలు పాఠశాల ఆవరణంలో ఏ విధంగా ఉంటున్నారో ఏ విధమైన ఆహారం వరకు అందుతుందో వారి తల్లిదండ్రులకు క్షుణ్ణంగా పాఠశాల ప్రిన్సిపల్ వివరించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజ్ హుకుంపేట లో కూడా మెగా పేరెంట్స్ 2.0 జరిగింది ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ సమ్మె పూర్ణిమ హాజరుకాగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ విద్యార్థుల తల్లితండ్రులతో అనేక అంశాలపై చర్చించారు మరియు ప్రోగ్రెస్ రిపోర్టర్లను వారికి అందించారు. తదుపరి విద్యార్థులు తల్లిదండ్రుల మ్యూజికల్ చైర్ మరియు తాడు లాగుట ఇలాంటి ఆటలు ఆడించి వారికి బహుమతులు అందజేశారు. ఫోటో ఫ్రేమ్ లో వంటి ఏర్పాటు చేసి వాటితో విద్యార్థులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులతో ఫోటోలు దిగి పేరెంట్స్ మీటి యొక్క ప్రాధాన్యతను ఆయన తెలిపారు అలాగే జి టి డబ్ల్యూ ఏ ఎస్ బాలుర రెండు పాఠశాలలో. ముఖ్యఅతిథిగా వైస్ ఎంపీపీ సూడుపల్లి కొండలరావు. ను ఆహ్వానించారు. మరియు ఎంఈఓ లను మరియు స్థానిక సర్పంచును ఆహ్వానించారు జి టి డబ్ల్యూ బాలుర రెండులో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదాభివందనం చేశారు. తదుపరి ఆటపాటలతో మెగా పేరెంట్స్ మీటింగ్ జరిగింది. అలాగే హుకుంపేట ప్రభుత్వ పాఠశాలలో హెడ్మాస్టర్ సువర్ణ రాజు ఆధ్వర్యంలో. మెగా పేరెంట్స్ మీటింగ్ జరిగింది విద్యార్థులు ఆటపాటలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పేరెంట్స్ మీటింగ్ ను ఘనంగా నిర్వహించారు. జిటిడబ్ల్యు బాలుర 1లో హెడ్మాస్టర్ బాలాజీ ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా జరిగింది. ముందుగా ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులతో మెగా పేరెంట్స్ మీటింగ్ యొక్క ముఖ్య ఉద్దేశం తెలియజేస్తూ పిల్లలు యొక్క ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు తదుపరి విద్యార్థులు తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు విద్యార్థులు తల్లులు ముగ్గుల పోటీలో పాల్గొని ఎంత ఉత్సాహంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అని ఆయన తెలిపారు. అలాగే జి టి డబ్ల్యూ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపల్ మీనా కుమారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా సిఐ సన్యాసినాయుడు విద్యా కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు మరియు వైస్ చైర్మన్ రమణమ్మ. మరియు విద్యార్థులు తల్లిదండ్రులను సిబ్బంది ఆహ్వానించారు ఇందులో భాగంగా సిఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఏ విధంగా మెలగాలి వారు సమాజంలో ఏ విధంగా ఉండాలి ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను అవరోహించాలని సి ఐ సన్యాసి నాయుడు తెలిపారు. అలాగే విద్యను తల్లిదండ్రులతో కూడా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తుకు కావలసినటువంటి సూచనలు ఆయన వారికి తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో చురుకుగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**గాజువాక పెన్ పవర్, జూలై 10:**మహా విశాఖ నగరపాలక సంస్థ 66 వార్డు లో సుపరిపాలన తొలి అడుగు 203 బూతులో నిర్వహించారు.
ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం చురుకుగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు చేపట్టారు. ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా చేస్తూ అభివృద్ధికి బాటలేస్తూ ఆంధ్ర రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ ఉండేదని ఇప్పుడు కూటమి ప్రభుత్వం ద్వారా మరి అనేక పరిశ్రమలు ఈ రాష్ట్రానికి రావడం అలాగే అభివృద్ధితో పాటు సంక్షేమంలో ఆంధ్ర రాష్ట్రం దూసుకు పోతుందని గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ నాయకత్వంలో గాజువాకలో పలు అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని ,66వ వార్డ్ లో ఉన్నటువంటి ప్రజలందరూ సంతోష పడుతున్నారని తమ అభిప్రాయం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 66 వార్డ్ మాజీ కార్పొరేటర్ 66 వ వార్డు ఇంచార్జ్ మహమ్మద్ రఫీ , లక్ష్మణరావు ,భాషా , చక్రధర్, వంశీ ,చంద్రరావు ,పూడి నాగేశ్వరరావు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ తో మేఘాలయ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ బృందం భేటీ



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూలై 10 :**
స్టడీ టూర్ నిమిత్తం గురువారం సాయంత్రం జిల్లాకు చేరుకున్న మేఘాలయ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ బృంద సభ్యులు మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను తన ఛాంబర్లో కలిశారు. ఈ క్రమంలో వివిధ అంశాలపై చర్చించుకున్నారు. వీళ్లంతా జిల్లాలో మూడు రోజుల పాటు పర్యటిస్తారు. విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ప్రాజెక్టులు, ఇతర అంశాలను క్షేత్రస్థాయి లో పరిశీలిస్తారు. పోర్ట్, క్రూయిజ్, లాంజ్ తదితర ప్రాంతాలను సందర్శిస్తారు. జిల్లా పర్యటన అనంతరం 12న వారు భువనేశ్వర్ వెళ్తారు. కలెక్టర్ ను కలిసిన వారిలో కమిటీ చైర్మన్, ఆ రాష్ట్ర ప్రజా ప్రతినిధులు,అధికారులు, సలహా దారులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్






- ఉపాధ్యాయులు,తల్లిదండ్రులతో కలిసి పిల్లలకు
- తగు సూచనలు, సలహాలు ఇచ్చిన కార్పొరేటర్ మొల్లి హేమలతలి

**బిమిలి, పెన్ పవర్, జులై 10 :**కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ (తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం) 5 వ వార్డులో గల పరదేశి పాలెం, బోరవాణి పాలెం, మారికవలస, రాజీవ్ గృహకల్ప, వికలాంగుల కాలనీ, శివశక్తి నగర్, బొట్టవానిపాలెం, నగరం పాలెం, సాయిరాం కాలనీ లలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మొల్లి హేమలత పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తల్లిదండ్రుల ఉపాధ్యా యుల ఆత్మీయ సమావేశం వలన పిల్లల భవి ష్యత్తును చక్కగా తీర్చిదిద్దే విధంగా ఉంటుంద ని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్య శాఖ పై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉండేటట్టు అన్ని సౌక ర్యాలు కల్పిస్తున్నారని, డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ పేరుతో పిల్లలకు పుస్తకాల కిట్లను అందిస్తు న్నారని, డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న%శ్% పౌష్టిక ఆహారం అందిస్తున్నారని, గత ప్రభుత్వం నాడు నేడు పేరుతో అన్ని స్కూళ్లను నిర్వీర్యం చేసి నిర్మాణ పనులను మధ్యలోనే వదిలేసింద ని, దానిపై ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలని ఆయా శాఖలకు ఆదేశాలు జారీ చేశారని, తొందరలోనే అన్ని పాఠశాలలో సంపూర్తిగా నిర్మాణాలు పూర్త వుతాయని ఆమె అన్నారు. పిల్లల భవిష్యత్తు లో తల్లిదండ్రులు తో పాటు ఉపాధ్యాయులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని, ప్రతి విద్యార్థిని ఉన్నతంగా తీర్చిదిద్దే విధంగా చర్య లు చేపట్టాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఉన్నత విద్యావంతులు ప్రతిభావం తులైన ఉపాధ్యాయులును నియమిస్తుందని వారు అన్నీ విధాలగా శిక్షణ పొంది పిల్లలకు విలువలతో కూడిన విద్యను బోధిస్తారని, కావున తల్లిదండ్రులు అందరూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించడానికి సంకోచించకూడదని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఎంతోమంది ఉన్నత స్థితికి చేరు కున్నారని కావున ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో నాయకులు దేవర శివ, కొండపు రాజు, ముచ్చి రామనాయుడు, బోర అప్పల సూరిబాబు రెడ్డి, శ్రీకాంత్, ఎర్రయ్య రెడ్డి, మన్యాల సురేష్ స్థానిక మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గూడెం కొత్తవీధిలో కేజీబీవీ పాఠశాలలో మెగా పేరెంట్ మీటింగ్ ఘనంగా నిర్వహణ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో (కేజీబీవీ) పండగ వాతావరణంలో మెగా పేరెంట్ మీటింగ్ ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాఠశాల చైర్మన్ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ బుజ్జిబాబు, ఏవో ఇమ్మానియేల్, పెన్ పవర్ రిపోర్టర్ మాదిరి చంటిబాబు, కూటమి నాయకులు సిద్ధార్థ మార్క్, వైద్యులు డాక్టర్ అచ్యుత్ హాజరై విద్యార్థులతో ముచ్చటించారు.వారు మాట్లాడుతూ, విద్యార్థులు చిన్ననాటి నుండి చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకొని, భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. డాక్టర్ అచ్యుత్ ప్రత్యేకంగా బాలికల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.ఈవో ఇమ్మానియేల్ మాట్లాడుతూ, విద్యార్థులు అంకితభావంతో చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మొబైల్ ఫోన్లపై అధిక ఆధారపడకుండా, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన "తల్లికి వందనం" కార్యక్రమంలో బాలికలు తమ తల్లుల పాదాలకు నమస్కరించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం తల్లులతో కలిసి కుర్చీ ఆట, ఇతర వినోదాత్మక క్రీడలు నిర్వహించగా, ఇది అందరినీ ఆకట్టుకుంది.అంతేకాక, "తల్లి పేరుట ఒక మొక్క" కార్యక్రమాన్ని కూడా నిర్వహించి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ధుమంతి సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ చిన్నయ్య పడల్, రెవెన్యూ శాఖ సిబ్బంది, విద్యార్థినిల తల్లిదండ్రులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# శ్రుష్టి వరల్డ్ స్కూల్, ఉక్కునగరం - మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లో ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై దృష్టి





**గాజువాక :పెన్ పవర్ ,జూలై 10:**ఉక్కునగరంలోని శ్రుష్టి వరల్డ్ స్కూల్లో గ్రేడ్ 1 విద్యార్థుల తల్లిదండ్రుల కోసం జీవన నాణ్యతను మెరుగుపరిచే మంచి ఆహార అలవాట్లు అనే అంశంపై మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ను నిర్వహించారు .ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, అధ్యాపకులు మరియు ప్రముఖ అతిథులు హాజరై దీన్ని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యాఆకర్షణగా, విశాఖపట్నం స్టీల్ జనరల్ హాస్పిటల్‌లో బాలల వైద్య విభాగానికి హెడ్‌గా పనిచేస్తున్న డాక్టర్ జితేంద్రనాథ్ సారంగి ఎం బి బి ఎస్ , ఎం డి పీడియాట్రిక్ ప్రత్యేకంగా హాజరై తన ప్రేరణాత్మక ఉపన్యాసాన్ని అందించారు.

ఆయన తల్లిదండ్రులను ఉద్దేశిస్తూ పిల్లలు తల్లిదండ్రుల ప్రతిబింబాలు అన్నారు. ప్రత్యేకించి జంక్ ఫుడ్స్, చాక్లెట్లు, చల్లని పానీయాల్లో ఉన్న అధిక పంచదార వల్ల పిల్లల్లో ఏర్పడే ఊబకాయం గురించి ఆయన హెచ్చరించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పిల్లల్లో పెంపొందించేందుకు మానసికంగా మరియు శారీరకంగా వారిని ప్రోత్సహించాలన్నారు.

వెల్నెస్ విజ్డం పేరుతో నిర్వహించిన ఈ సెషన్‌లో, శారీరక ఆరోగ్యం, తక్కువ క్యాలరీలతో కూడిన ఆహారం, వ్యాయామం, యోగా వంటి అంశాలపై విలువైన సూచనలు అందించారు.

ఈ సమావేశానికి 'ప్రముఖ సైకాలజిస్ట్,శ్రుష్టి వరల్డ్ స్కూల్ డైరెక్టర్ సుశీలా రాణి ప్రత్యేక అతిథిగా హాజరై ఆరోగ్యాన్ని విద్యలో భాగంగా తీసుకురావడంపై ఆమె దృఢ నిబద్ధతను వివరించారు. పిల్లల మానసిక, భావోద్వేగ అభివృద్ధిపై ఆమె చేస్తున్న సేవలు శ్రేయోభిలాషులందరినీ ఆకట్టుకున్నాయు.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియ కేర్ అండ్ గ్రో సీఈవో మేఘన కంభం చిన్నపిల్లల అభివృద్ధిపై దేశంలోనే మొట్టమొదటిగా ప్రారంభించిన ప్రోగ్రామ్‌కి గుర్తింపు లభించింది. ఈ కార్యక్రమం భారతదేశవ్యాప్తంగా విద్యార్థుల అభ్యున్నతికి సేవ చేస్తోంది.

ఈ సమావేశం మార్గదర్శకతతో పాటు ధైర్యాన్నిచ్చే ఆత్మవిశ్వాసంతో ముగిసింది. శ్రుష్టి వరల్డ్ స్కూల్ పిల్లల సమగ్ర అభివృద్ధికి ఎంత నిబద్ధంగా పని చేస్తుందో ఇది మరొకసారి నిరూపించింది.

# రోటరీ క్లబ్ ఆఫ్ గాజువాక సమతకి పురస్కారాలు





**గాజువాక పెన్ పవర్, జూలై 10:**ఆంధ్రప్రదేశ్ రోటరీ క్లబ్ సారధ్యంలో రాజమహేంద్రవరంలో జరిగిన రోటరీ విజయం డిస్ట్రిక్ట్ అవార్డ్స్ ఫంక్షన్ కి 2024-2025 కి రోటరీ క్లబ్ ఆఫ్ గాజువాక సమత కి ఏడు అవార్డులు రావడం జరిగింది. ఈ అవార్డ్స్ ని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరావు చేతుల మీదుగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సిరట్ల శ్రీనివాస్ , లక్ష్మణరావు, హిమంత్, జాన్ డీన్, వెంకట్రావు, సత్యవాణి మరియు సూర్యనారాయణ అందుకోవడం జరిగింది. క్లబ్ ప్రెసిడెంట్ సిరట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖపట్నం కి గాను అత్యధిక అవార్డులు గాజువాక సమతాకే దక్కాయని ఈ సంవత్సరం చేసిన సేవా కార్యక్రమాలకి క్లబ్ మెంబర్స్ సహకారంతో ఈ అవార్డులు లభించాయని ఆనందం వ్యక్తం చేశారు. ఎకనామిక్ కమ్యూనిటీ డెవలప్మెంట్, డిసీస్ ఇన్ ప్రివెన్షన్ అండ్ ట్రీట్మెంట్, అవుట్ స్టాండింగ్ సర్వీస్ ఇన్ కమ్యూనిటీ సర్వీస్, బ్లడ్ డొనేషన్ క్యాంప్స్, అవుట్ స్టాండింగ్ సర్వీసింగ్ ఎన్విరాన్మెంట్, వెల్ ఆర్గనైజింగ్ గవర్నర్ అఫీషియల్ విసిట్ మరియు డిస్టిక్ కాన్ఫరెన్స్ లకిగాను అవార్డులు లభించేయని తెలియజేశారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు-పల్లా శ్రీనివాసరావు





**గాజువాక : పెన్ పవర్, జూలై 10:**ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను కూటమి ప్రభుత్వం నడిపిస్తుందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఘనంగా చేపట్టిన పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం హైస్కూల్లో ఎమ్మెల్యే పల్లా చేతుల మీదగా అధికారులు ప్రారంభించారు.

ముఖ్యంగా టీచర్స్ పేరెంట్స్ మధ్య పిల్లలు యొక్క భవిష్యత్తు ఆధారపడి ఉందని, పిల్లలు యొక్క చదువు భవిష్యత్తు కోసం పేరెంట్ టీచర్ మధ్య సమావేశం జరిగితే భవిష్యత్తు చాలా గొప్పగా ఉంటాయని భావించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే పల్లా అన్నారు .

హెూలిస్టిక్, గ్రీన్ పాస్పోర్ట్, హెల్త్ కార్డ్ అనే నూతన ఒరవడికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పూనుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, దీని ద్వారా విద్యార్థులు పేరెంట్స్ పిల్లలు బడికి పంపించడానికి చాలా సంతోషకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.

కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి, జనసేన నేత గుంటూరు నరసింహమూర్తి, టిడిపి నాయకులు ఈటి శ్రీనివాసరావు 68 వ వార్డు టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం





**గాజువాక: పెన్ పవర్, జూలై 10:**జివిఎంసి 69వ వార్డు లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి,విద్యార్థినిల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కాకి గోవిందరెడ్డి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకి చేస్తున్న మంచి అలాగే ప్రభుత్వా పాఠశాలలో కల్పిస్తున్న మోలిక సదుపాయాలు గురించి పిల్లలు తల్లితండ్రులకి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యాకమిటి చైర్మన్స్,ఉపాధ్యాయలు మరియు పిల్లలు తల్లీ తండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి.



ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్.



**పరవాడ (పెన్ పవర్) జూలై 10:** విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహిస్తే వారు ఉన్నతమైన విద్యను అభ్యసించడానికి దోహదపడుతుందని ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మెగా పేరెంట్స్ టీచర్ సమావేశాలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కార్యక్రమానికి ముందు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పుష్ప గుచ్చం ఇచ్చి ఎంపీపీకి ఇతర నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడ చదువుకునే విద్యార్థులతో మాట్లాడి, ఆ విద్యార్థుల ఆలోచనలు, ఆసక్తిని అడిగి తెలుసుకుని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, మీరు అనుకున్న విజయాలు దిశగా అడుగులు వేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో మంచి పాఠశాలలతో పాటు, మానసిక, శారీరక అభివృద్ధికి తల్లిదండ్రుల దృష్టి అవసరమని గుర్తు చేశారు. పిల్లలకు మొబైల్ ఫోన్స్ ఇచ్చే విషయంలో తల్లిదండ్రులు టీచర్స్ కూడా ఆ ప్రమాదంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు ఉత్తీర్ణత 65% నుండి 100% కు తీసుకు వెళ్లేలా టీచర్లతో పాటు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని, తల్లిదండ్రుల యొక్క కార్యక్రమానికి వచ్చి పిల్లలు సంతోషంలో భాగస్వాములు అయ్యారని తమ అమూల్యమైన సందేశం ఇచ్చారు. అనంతరం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులు తల్లిదండ్రులకు ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ చుక్కా రామనాయుడు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, టిడిపి సాంస్కృతిక విభాగ అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు, వైసీపీ నాయకులు పైల రాధాకృష్ణ, పైల టీవీ అప్పారావు,

బిజెపి నాయకులు కుంద్రాపు సోమినాయుడు, వ్యవసాయ అధికారి ఎం రమాదేవి, ముఖ్య నాయకులు పైల అప్పారావు, పైల హరీష్, పైల అప్పలనాయుడు, వెన్నెల సన్యాసిరావు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను నమ్మి చదువుతున్న లక్షలాది పిల్లల కోసం మన బాధ్యత





- విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా పటిష్టమైన బాటలో ప్రభుత్వ చర్యలు
- మెగా పీటీఎం 2.0 లో విశాఖ ఎం.పీ.భరత్
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎం.పీ భరత్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 10 :**విశాఖపట్నం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా తల్లిదండ్రులు- ఉపాధ్యాయు ల సమావేశాలు పీటీఎం 2.0 అద్భుతంగా జరిగాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా స్పందించారు. ఈ నేపథ్యంలో భీమిలి, విశాఖ ఉత్తర, దక్షిణ నియోజకవర్గంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భీమిలి నియోజకవర్గంలో ఎస్ ఎస్ కాలనీ జడ్పీహెచ్ఎస్ స్కూల్, విశాఖ దక్షిణ నియో జకవర్గంలోని డాబా గార్డెన్స్ వద్ద ఉన్న ఉమెన్స్ కాలేజీ, ఎన్జీజో కాలనీ జడ్పీహెచ్ఎస్ పాఠశాల, 42వ వార్డులోని కె.ఎం. హైస్కూల్ లో నిర్వహించిన పీటీఎం సమావేశాల్లో పాల్గొన్నా రు.ఈ సంద ర్భంగా ఎం.పీ.భరత్ మాట్లాడుతూ "రాష్ట్రంలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఉపాధ్యా యుల బదిలీల వ్యవహారంలో రాజ కీయ లాభనష్టాలను పక్కన పెట్టి, పారదర్శక తతో వ్యవహరిస్తున్న విద్యాశాఖ మంత్రి గారి చర్యలు శ్లాఘనీయమైనవి. ఈ దిశగా ప్రభుత్వ నడక మరింత మంచి ఫలితాలను తీసుకురా వాలని ఆశిస్తున్నా," అన్నారు.తల్లిదండ్రులతో మాట్లా డుతూ %-% "విద్యార్థులు మత్తు పదార్థా లకు బానిసలు కాకుండా ఉండేందుకు మనమం తా కలిసి పనిచేయాలి. స్కూళ్ల పరిసరాల్లో మ త్తు పదార్థాల ప్రభావం కనిపించకుండా ఉండేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. విద్యార్థులు మంచి పౌరులుగా ఎద గాలంటే కుటుంబం, పాఠశాల ఒకటిగా పనిచే యాలి," అని పిలుపునిచ్చారు.ప్రస్తుతం విద్యా వ్యవస్థను మార్పు దిశగా నడిపేందుకు ప్రభు త్వం చేపడుతున్న కార్యక్రమాలకు సమాజం నుండి పూర్తి మద్దతు అవసరమని ఎం.పీ.భరత్ వ్యాఖ్యానించారు.ఇలాంటి సమావేశాలు పాఠ శాలల స్థాయిలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచి, విద్యార్థుల మానసిక వికాసానికి దోహ దపడతాయని అన్నారు. "ప్రభుత్వ విద్యను నమ్మి చదువుతున్న లక్షలాది పిల్లల కోసం మన బాధ్యత మరింత పెరుగుతుంది," అంటూ ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఆయన చైతన్యపరిచారు.

## పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం

- ఏకలవ్య గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్ మీటింగ్
- ముఖ్య అతిథిగా జీకే వీధి సీఐ పి.వరప్రసాద్





**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూలై 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్ మీటింగ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీకే వీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.వరప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పేరెంట్స్‌తో పాటు విద్యార్థులతోనూ ప్రత్యేకంగా ముచ్చటించారు. పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని ఆయన అన్నారు. విద్యార్థులు పాఠశాలకే పంపితే సరిపోదని, తల్లిదండ్రులు వారి ప్రవర్తనను పర్యవేక్షిస్తూ వారిని తరచూ పరామర్శించాలని సూచించారు. వ్యక్తిగత స్థాయిలో పిల్లలను గమనించాలనీ, వారిలో కనిపించే మార్పులను గుర్తించి, అవసరమైన సలహాలు ఇవ్వాలన్నారు. విద్యార్థులు కూడా చదువు పట్ల శ్రద్ధగా ఉండాలనీ, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాల్లో వస్తున్న చెడు కంటెంట్ పట్ల ఆకర్షితులవ్వకుండా, తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులతో గూడ సంభంధాలు కలిగి ఉండాలని, క్రమశిక్షణతో చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వస్తేనే వెనక ఇంతమంది వస్తున్నారు





- సీ.ఎం.అయితే ఇంకా ఎక్కువమంది వస్తారు.
- ఆనందపురం హైస్కూల్ మెగా పి.టి.ఎం.లో అబ్బురపరిచిన విద్యార్థి

**భిమిలి, పెన్ పవర్, జులై 10** :ఎమ్మెల్యే వస్తేనే వెనక ఇంతమంది వస్తున్నారు. సీఎం అయితే ఇంకా ఎక్కువమంది వస్తారు. నేను కూడా సీఎం నయ్యి చంద్రబాబు నాయు డిలా రాష్ట్రంలో మంచి పనులు చేస్తా.. అంటూ ఆనందపురం హైస్కూల్లో గోపీ అనే విద్యార్థి స్టేజ్ పై మాట్లాడి అందరినీ అబ్బురపరిచాడు. గురు వారం హైస్కూల్లో నిర్వహించిన మెగా పి.టి.ఎం. 2.%వా% లో ముఖ్యఅతిథిగా హాజరైన భీమిలి ఎమ్మె ల్యే గంటా శ్రీనివాసరావు భవిష్యత్ లో ఏం కావాలనుకుంటున్నారనేది విద్యార్థులను అడి గారు. చాలామంది విద్యార్థులు ఐఏఎస్. ఐపీ ఎస్.డాక్టర్.అని రాయగా..గోపీ అనే విద్యార్థి సీఎం అని రాయడం ఎమ్మెల్యే దృష్టిని ఆకర్షిం చింది. ఆ విద్యార్థిని స్టేజ్ పైకి పిలిచి ఎందుకు సీఎం అవ్వాలని అనుకుంటున్నావ్ అని ప్రశ్నిం చారు. సీఎంగా చంద్రబాబు రాష్ట్రా నికి ఎంతో చేస్తున్నారని ఆ విద్యార్థి చెప్పారు. 4 సార్లు సీఎంగా చేసి.. జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసిన చంద్రబాబు దేశంలో ఎంతో మందికి ఆదర్శమని. అలాంటి దిగ్గజాన్ని స్ఫూ ర్తిగా తీసుకోవాలన్న ఆ విద్యార్థి ఆలోచనను మెచ్చుకున్నారు. అయితే సర్పంచ్.ఎంపీటీసీ.. జెడ్పీటీసీ.. ఎమ్మెల్యే.. ఎంపీ.. వంటి రాజకీయ పదవుల గురించి ఆకళింపు చేసుకోవాలని. అన్నింటికి మించి చంద్రబాబులా ఉన్నత చదువులు ముందుగా పూర్తి చేసుకోవాలని సూచించారు. సామాజిక సేవ చేయడమంటే ఇష్టమని.. అందుకే ఐఏఎస్ అవుదామని లక్ష్యంగా చేసుకున్నానని దీపిక వర్షిణి అనే పదో తరగతి విద్యార్థిని చెప్పింది. కుటుంబ పోషణ కు, తనను చదివించడానికి ఎంతో కష్టపడుతు న్న తండ్రి కోసం ఐపీఎస్ అవుతానని సత్యనా రాయణ అనే విద్యార్థి చెప్పాడు. తన ఊరిలో సరైన వైద్య సౌకర్యం లేక అందరూ ఇబ్బంది పడుతున్నారని, పెద్దయ్యాక డాక్టర్ గా ఊరికి సేవ చేస్తానని భాగ్యశ్రీ అనే విద్యార్థి చెప్పింది. థాంక్యూ సీఎం సార్. ఆరో తరగతి చదువుతున్న పరిమళ అనే విద్యార్థిని మాట్లాడుతూ ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇవ్వడం వల్ల తనతో పాటు తన తమ్ముడికి కలిపి రూ.26 వేలు పడ్డాయని. విద్యా మిత్ర కింద నాణ్యమైన స్కూల్ బ్యాగ్, యూనిఫారం, షూస్, సాక్స్ అందాయని. థాంక్యూ సీ ఎం సార్ అంటూ చెప్పిన మాటలు ఆకర్షించాయి.

## విద్యార్థులు నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా టీచర్లు, తల్లిదండ్రులు వారిని ప్రోత్స హించాలని





- ఉన్నత లక్ష్యాలను చేరుకోవడంలో టీచర్లు, తల్లి దండ్రులది కీలక పాత్ర
- భీమిలి ఎమ్మెల్యే గంటా

**భిమిలి, పెన్ పవర్, జులై 10** :విద్యార్థులు నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా టీచర్లు, తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం ఆనందపురం స్కూల్ ఆవరణలో జరిగిన మెగా పి.టి.ఎం. 2.%వా% లో ఆయన మాట్లాడుతూ విద్యా ర్థుల్లో ఉన్న మంచి ఆలోచనలు ఆచరణలోకి తీసుకువచ్చే గురుతర బాధ్యతను తీసుకోవా లన్నారు. ప్రతి క్లాస్ టీచర్ విద్యార్థుల లక్ష్యాల ను, ఆలోచనలు తెలుసుకోవాలని సూచించా రు. వైసీపీ ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసిందని, అయిదేళ్లలో ఒక్క టీచర్ పోస్టును కూడా భర్తీ చేయలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే 16,347 టీచర్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టి, విద్యపై చిత్తశుద్ధిని నిరూపించుకుందన్నారు. టీచింగ్ లో ప్రతిభావంతులు ప్రభుత్వ టీచర్ ఉద్యోగానికి ఎంపికవుతారని. ఆ ఉద్యోగం రానివాళ్లు ప్రైవేట్ పాఠశాలల్లో టీచర్ గా చేరుతారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య. ఉచిత భోజ నం. ఉచిత పుస్తకాలు, యూనిఫారాలు. ఇస్తుంటే కాదని, కొందరు తల్లిదండ్రులు స్థోమతకు మించి ఫీజులు కట్టి ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడంపై పునరాలోచన చేయాలన్నారు. హైస్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి.. అసంపూ ర్తిగా ఉన్న తరగతి గదుల నిర్మాణానికి హామీ ఇచ్చారు. తండ్రిని కోల్పోయిన ఇద్దరు విద్యార్థు ల చదువు ఆగిపోకుండా శిరీష అనే పూర్వ విద్యార్థిని పంపిన రూ.25 వేలను, అలాగే ప్రతిభ చూపించిన విద్యార్థులకు ప్రోత్సాహకా లు గంటా చేతుల మీదుగా అందజేశారు. విద్యా ర్థులతో కలిసి గంటా శ్రీనివాసరావు సహపంక్తి భోజనం చేసి.. నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం హైస్కూల్ ఆవరణలో గ్రీన్ పాస్ పోర్ట్ పథకం కింద మొక్క నాటారు. కార్యక్ర మంలో డి.ఇ.ఓ. ప్రేమ కుమార్, సమగ్ర శిక్ష ఏపీడీ చంద్రశేఖర్, హెడ్ మాస్టర్ రామేశ్వర రావు, ఎంపీడీఓ జానకి, ఎమ్మార్వో శ్రీనుబాబు, జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, కూటమి నాయకులు బి.ఆర్.బి. నాయుడు, మీసాల సత్యనారాయణ, అప్పలరాజు, శాఖారి శ్రీనివాస్, బలిరెడ్డి మల్లికార్జునరావు, బమ్మిడి తారక్ తదితరులు పాల్గొన్నారు. భీమిలి జూని యర్ కాలేజీలోవిద్యారంగానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యధిక బడ్జెట్ కేటాయిస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపా రు. మెగా పి.టి.ఎం. 2.%వా% లో భాగంగా గురువా రం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకోవడ మే కాకుండా దాన్ని సాధించుకోవడానికి కష్టపడ డమొక్కటే మార్గమని పేర్కొన్నారు. తల్లిదండ్రు లు పేరు నిలబెట్టేలా ఉన్నత శిఖరాలకు చేరుకో వాలని అన్నారు. విద్యార్థులకు వడ్డించే భోజ నాన్ని ప్రతిరోజూ ముందుగా తినే ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ ను అభినందించారు. గ్రౌండ్ లో స్టేజ్ నిర్మాణానికయ్యే రూ.2 లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. చదువులో ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థులకు రూ.10 వేల చొప్పున పూర్వ విద్యార్థి, ఆదాయపన్ను శాఖా ధికారి మహీధర్ ప్రకటించిన నగదు ప్రోత్సాహ కాన్ని గంటా అందజేశారు. కాలేజీ ఆవరణలోని అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భీమిలి జనసేన ఇంచార్జ్ పంచకర్ల సందీప్, కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాడు చిన్ని కుమారి లక్ష్మి, ఎమ్మార్వో రామారావు, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, సీఐ తిరుమలరావు, కూటమి నాయకులు గొలగాని నరేంద్ర, గాడు అప్పలనాయుడు, గంటా నూకరాజు, షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.


## పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం

- ఏకలవ్య గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్ మీటింగ్
- ముఖ్య అతిథిగా జీకే వీధి సీఐ పి.వరప్రసాద్




**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూలై 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్ మీటింగ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీకే వీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.వరప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పేరెంట్స్‌తో పాటు విద్యార్థులతోనూ ప్రత్యేకంగా ముచ్చటించారు. పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని ఆయన అన్నారు. విద్యార్థులు పాఠశాలకే పంపితే సరిపోదని, తల్లిదండ్రులు వారి ప్రవర్తనను పర్యవేక్షిస్తూ వారిని తరచూ పరామర్శించాలని సూచించారు. వ్యక్తిగత స్థాయిలో పిల్లలను గమనించాలనీ, వారిలో కనిపించే మార్పులను గుర్తించి, అవసరమైన సలహాలు ఇవ్వాలన్నారు. విద్యార్థులు కూడా చదువు పట్ల శ్రద్ధగా ఉండాలనీ, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాల్లో వస్తున్న చెడు కంటెంట్ పట్ల ఆకర్షితులవ్వకుండా, తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులతో గూడ సంభంధాలు కలిగి ఉండాలని, క్రమశిక్షణతో చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## విప్లవ వీరులకు నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం జులై 10. పెన్ పవర్.** కురుపాం నియోజకవర్గం, గుమ్మ గ్రామంలో శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధ పోరాట విప్లవ వీరులు కామ్రేడ్లు వెంపటాపు సత్యం, ఆదిబట్ల కైలాసం మాష్టారుల 55వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి. కార్యక్రమంలో వెంపటాపు భారతమ్మ గుమ్మ గ్రామస్తులు మరియు తదితరులు. పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ డే వేడుకలు



**అనంతగిరి జూలై 10 పెన్ పవర్:** మెగా పేరెంట్స్ డే సంబరాలు అనంత గిరి ఏకలవ్య పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల వైస్ చైర్మన్ దీశరీ దేముడమ్మ తెలిపారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన మెగా పేరెంట్స్ డే సంబరాలు అనంతగిరి ఏకలవ్య పాఠశాలలో ప్రిన్సిపాల్ సన్యాసిరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల మధ్య చేయడం ఎంతో విద్యార్థులకి మేలు చేస్తుందని, విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాలలో ఉన్న సమస్యలు కూడా ఉపాధ్యాయుల దృష్టిలో పెట్టడం జరుగుతుందని, ఇటువంటి కార్యక్రమాలు ద్వార విద్యార్థుల తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు ఎటువంటి అపార్థాలు లేకుండా ఒకతాటి లో పాఠశాల ముందుకు నడుస్తుందని, ఆమె అన్నారు. ప్రిన్సిపల్ సన్యాసిరావు మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తు బాగోవాలి అంటే గురువు మాట గురువు బాటలో నడుచు కోవాలని, చెడు అలవాటులకు బానిస కాకూడదని గురువు బాటలో నడిస్తే ఉన్నత స్థానాన్ని వారు అందుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ మోహన్ నాయక్, తిరుపతి రావు, వెంకట రావు, పాఠశాల సిబ్బంది పాఠశాల చైర్మన్ మహేష్, పిల్లలు తల్లీ దండ్రులు తదితరులు పాల్గున్నారు.

# ఘనంగా నిర్వహించబడిన మెగా పేరెంట్ మీటింగ్







**విద్యార్థుల భవిష్యత్తుపై చర్చ, ఉల్లాసకర ఆటలు**

**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూలై 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ బాలికల ఆశ్రమ పాఠశాల, ఆర్.వి నగర్ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల మరియు మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో మెగా పేరెంట్ మీటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులకు ఘనస్వాగతం పలుకుతూ కవాతు నిర్వహించారు. సభా ప్రాంగణానికి విద్యార్థులను అనుసరించి తల్లిదండ్రులు ప్రాంగణంలోకి ప్రవేశించారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలపై ముఖ్య అతిథులు, ఉపాధ్యాయులు వివరంగా మాట్లాడారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సీఐ వరప్రసాద్ విద్యార్థులకు మార్గదర్శనం చేస్తూ వారి లక్ష్యాలను సాధించేందుకు పాటించవలసిన శ్రమ, క్రమశిక్షణను వివరించారు. అనంతరం తల్లిదండ్రులతో కలిసి ఆటవిడుపు కార్యక్రమాలు నిర్వహించారు. ఆటల పోటీలు నిర్వహించి, విద్యార్థులకూ, తల్లిదండ్రులకూ ఆనందాన్ని కలిగించారు. ఈ మెగా పేరెంట్ మీటింగ్ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు సుమిత్ర, ఊలం చిన్నయ్య పడాల్, రమణ రావుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమం ముగింపున ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించగా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం కూడా చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దామనపల్లిలో శానిటేషన్ మరియు హార్టికల్చర్ పనులను పరిశీలించిన ఎంపీడీవో





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు పంచాయతీలో నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. వర్షాకాలం కనుక పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. దగ్గరుండి శానిటేషన్ చేయించారు. అనంతరం పంచాయతీలో మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల నాటే పనులను పరిశీలించారు. మొక్కల పెంపకానికి రైతులను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ, సెక్రటరీ రుత్తుల వెంకట శివలక్ష్మి,వీఆర్వో తగ్గి రామారావు, డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, వెటర్నరీ అసిస్టెంట్ బాలయ్య, మహిళా పోలీసు భారతి, సర్వేయర్ బుజ్జిబాబు, వార్డు సభ్యులు కృష్ణారావు, వీఆర్పీలు సత్తిబాబు వివేకానంద దొర,క్లాప్ మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

## దామనపల్లిలో శానిటేషన్ మరియు హార్టికల్చర్ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు పంచాయతీలో నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. వర్షాకాలం కనుక పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. దగ్గరుండి శానిటేషన్ చేయించారు. అనంతరం పంచాయతీలో మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల నాటే పనులను పరిశీలించారు. మొక్కల పెంపకానికి రైతులను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ, సెక్రటరీ రుత్తుల వెంకట శివలక్ష్మి,వీఆర్వో తగ్గి రామారావు, డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, వెటర్నరీ అసిస్టెంట్ బాలయ్య, మహిళా పోలీసు భారతి, సర్వేయర్ బుజ్జిబాబు, వార్డు సభ్యులు కృష్ణారావు, వీఆర్పీలు సత్తిబాబు వివేకానంద దొర,క్లాప్ మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ డే 2.0 గంటా శ్రీనివాసరావు



**పద్మనాభం, పెన్ పవర్,జులై 10 :**మెగా పేరెంట్స్ డే 2.0 కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో రెడ్డిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లి దండ్రులు హాజరై కార్యక్రమం చక్కటి వాతావరణం లో పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలతో ఆద్యంతం ఉత్సాహంగా జరిగినది.
ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ సిబ్బందితోపాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు మరియు ఎక్స్ జడ్పిటిసి కసిరెడ్డి దామోదర్ రావు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగినది

# జీవీఎంసీ కార్మికుల సమిష్టి శ్రమ వెలకట్టలేనిది





- జీవీఎంసీ జోన్ 2 జెడ్ సి కనకమహాలక్ష్మి పర్యవేక్షణ అధికారుల సమిష్టి కృషితో సుందర విశాఖ
- సిబ్బందిని కార్మికులను అభినందించిన ఎంహెచ్ఓ డాక్టర్ కిషోర్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 10:** జీవీఎంసీ ఉన్నత అధికారులు పారిశుద్ధ కార్మికులు,వివిధ విభాగాల సమిష్టి కృషితో సుందర విశాఖ సాధ్యం. త్రాగునీరు,సంచార మరుగుదొడ్లు,ఇంజనీరింగ్ వ్యవస్థ,మలేరియా విభాగం, ప్రజా ఆరోగ్య శాఖ అంగన్వాడి డాక్టర్లు ఏఎన్ఎం లు, పారిశుధ్య కార్మికుల, సచివాలయ సిబ్బంది సమిష్టి కృషి వెలకట్టలేనిది, ముఖ్యంగా అన్ని రంగాలను ఏకతాటిపై తీసుకువచ్చి కష్టపడి పనిచేస్తున్న జీవీఎంసీ ఉన్నత అధికారులు అందరినీ ఒక తాటిపై తీసుకుని వచ్చి దేశంలో నగర కీర్తి ప్రతిష్టను తెలియజేస్తూ ఎప్పటికప్పుడు ఒకరికొకరు సమన్వపరుస్తూ సమిష్టి కృషితో విశాఖ నగర సుందరీకరణ సాధ్యమైందని, లక్షలలో తరలి వచ్చిన గిరి ప్రదక్షిణ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు వహించి గిరి ప్రదక్షణ మొదటి రోజు నుండి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, అధికారులతో గిరిప్రదక్షిణ అనంతరం నగరం ఎప్పటిలాగే సుందరమైన రహదారులు పర్యావరణ పరిరక్షణకై పడిన కష్టం వెలకట్టలేనిది.నగర ప్రజలు జీవీఎంసీ సిబ్బంది అధికారుల పడిన కష్టాన్ని గుర్తిస్తూ వారిని అభినందిస్తున్నారు.
గిరి ప్రదక్షిణ సందర్భంగా మొదటి రోజు నుండి నేటి వరకు కష్టపడి పనిచేసిన జీవీఎంసీ జోన్ 2 పరిధి వివిధ విభాగాల ఉన్నత అధికారులకు దిగువ సిబ్బందికి,కార్మికులకు గిరి ప్రదక్షిణ సందర్భంగా సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి తెలియజేశారు.









# మెగా ఆత్మీయ సమావేశం.





**అరకులోయ పెన్ పవర్ 10:**ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ మండలం కేంద్రంలో వివిధ పాఠశాలల్లో గురువారం ఉపాధ్యాయులు, తల్లితండ్రుల ఆత్మీయ సమావేశంలో అరకులోయ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఆర్టీసి విజయనగరం రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర పాల్గొన్నారు.స్పోర్ట్స్ పాఠశాల,దండకారణ్య జూనియర్ కళాశాల, గర్ల్స్ కళాశాల యండపల్లి వలస, గర్ల్స్ పాఠశాల ఏకలవ్య అరకులోయ జూనియర్ కళాశాల లలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెదలబుడు సర్పంచ్ పెట్టేలి దాసుబాబు. శెట్టి బాబురావు. బిజెపి మండల అధ్యక్షులు రామచందర్.వైస్ సర్పంచ్ పాడి చందు నిర్మల. ఎంపిపి పొద్దు అమ్మన. గొల్లోరి సుబ్బారావు. పెదలబుడు ఎంపీటీసీ భీమరాజు. కుమార్. బోరిబోరి లక్ష్మి.మండల మహిళా అధ్యక్షురాలు ద్రౌపతి. చందు.యూనిట్ ఇంచార్జి నూకరత్నం. వార్డు మెంబర్ గంగా.రాజు.వార్డు సభ్యులు నాగరాజు, దామోదర్. వెంకట రావు, సిద్దు, నారాయణ,అరకు అసెంబ్లీ కో ఆర్డినేటర్ బాలు దొర, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలి..

### అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

**అరకులోయ పెన్ పవర్ 10:**అరకు నియోజకవర్గం మండల కేంద్ర పరిధిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోబిఅరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో వైసీపీ నేతలతో కలిసి పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది తల్లిదండ్రులకు మెగా మీటింగ్ హా!దగ మీటింగ్ హా! అని కూటమి ప్రభుత్వానికి ప్రశ్నించారు.చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన సంవత్సర కాలంలో ఎన్నో మెగా మీటింగ్లు,ప్రజలకు ఎన్నో కల్లబొల్లి మాటలతో దగ పనులు చేశారని తెలిపారు.ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి అమ్మ ఒడి 15000 ఇస్తున్నట్టు ప్రచారం చేసుకున్న, ఇప్పటికి చాలా మంది తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ కాని పరిస్థితి ఉందని పేర్కొన్నారు.ఏడాది పాలనలో ఉద్యోగాలు తీసి,నిరుద్యోగ భృతి మాట లేకుండా చేశారని,నిరుద్యోగ భృతి రూ.36 వేలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు.?అన్నధాత సుఖీభవ (రైతు భరోసా ) జూన్ 20 తేదీన ఇస్తామని చెప్పి ఇవ్వలేదు మళ్ళీ జూన్ 30 అన్నారు.
అసలు ఎప్పుడు ఇస్తారని గత జగనన్న ప్రభుత్వంలో మే నెలలోనే రైతు భరోసా వచ్చేదని గుర్తు చేసి కూటమి ప్రభుత్వం రైతులను కూడ దగా చేసిందని పేర్కొన్నారు.పేరెంట్స్ మీటింగ్ వలన డబ్బులు వృధా తప్పితే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు
ఎటువంటి ఉపయోగం లేదని తెలిపారు.అల్లూరి జిల్లాలో



డోలి మోతలు గల గ్రామాలకు రహదారులు నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చి డోలి మోతలు నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు.అన్ని వర్గాల ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో
వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పాంగి చిన్నారావు.మాజీ ఉమ్మడి విశాఖపట్నం ఎస్టీ సెల్ అధ్యక్షుడు కమ్మిడి అశోక్ అల్లూరి జిల్లా వైసీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు పెట్టెలి శుక్ర అరకులోయ వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు స్వాబి రామ్ మూర్తి డుంబ్రిగూడ వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి పరశురామ్.పెదలబుడు 3 ఎంపీటీసీ సభ్యులు సమర్ధి శత్రుగును .
అరకులోయ వైసీపీ మండల పార్టీ ఉపాధ్యక్షుడు పల్టాసింగి విజయ్.అరకులోయ వైసీపీ మండల పార్టీ ఉపాధ్యక్షుడు గుడివాడ ప్రకాష్.వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్నీనరసింహ మూర్తి రాజ్ కుమార్ రామచందర్ బిగరం పూర్ణ శేఖర్ బిజన్ని అర్జున్ గుంజేడి ప్రసాద్ శివ తదితరులు పాల్గొన్నారు.

## వీరవరం పాఠశాలకు టీచర్ ను నియమించాలి

- ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకునే నాధుడే లేడా?
- వంచుల సర్పంచ్ వనపల కాసులమ్మ ఆవేదన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 10:**విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులులైనప్పటికీ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పలు పాఠశాలల్లో ఇప్పటికీ ఉపాధ్యాయుల లేమి సమస్య కొనసాగుతోంది. జిల్లాలోని జీకే వీధి మండలం వంచుల పంచాయతీ పరిధిలో ఉన్న వీరవరం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఇప్పటివరకు ఉపాధ్యాయుడు రాకపోవడం బాధాకరం అని వంచుల పంచాయితీ సర్పంచ్ వనపల కాసులమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఎడ్యుకేషన్ లీవ్‌పై వెళ్లినందున ప్రస్తుతం పాఠశాలలో ఏ టీచర్ కూడా లేరని చెప్పారు.గత విద్యా సంవత్సరంలో స్థానికుల డిమాండ్ మేరకు అధికారులు డిప్యూటేషన్‌పై ఒక ఉపాధ్యాయుని నియమించారని, అయితే ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఆయన మళ్లీ తాను ముందుగా విధులు నిర్వహించిన పాఠశాలకు తిరిగి వెళ్లిపోయినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో పాఠశాలకు వచ్చి విద్యార్థులు ఏం చేయాలో తెలియక కూర్చొని మళ్లీ వెనుదిరుగుతున్న పరిస్థితి నెలకొంది.ఇది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోందని సర్పంచ్ తెలిపారు. వీరవరం ఎంపీపీఎస్ పాఠశాలకు తక్షణమే ఉపాధ్యాయుని నియమించాలని, విద్యార్థుల హక్కులను కాపాడే చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను డిమాండ్ చేశారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవటం లేదని తక్షణమే పాఠశాలలో శాశ్వత ఉపాధ్యాయుని నియమించాలని ఆమె డిమాండ్ చేశారు.

# మండలంలో ఘనంగా మెగా పిటిఎం కార్యక్రమాలు

**పాఠశాలల్లో ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి, స్థానిక ఎస్సై జె రామకృష్ణ.**





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జులై 10.**మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ 2.0 మండలంలో గల 202 పాఠశాలల్లో అంగరంగ వైభవంగా జరిగాయి. పలు పాఠశాలలో మామిడి ఆకుల తోరణాలతో అలంకరణ చేశారు. మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలు 1, 2తో పాటు గిరిజన సంక్షేమ ఆశ్రమబాలుర పాఠశాల 1లో ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ 2.0 ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో పలువురు వక్తలు మాట్లాడుతూ.. మెగా పిటీఎం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని, మెగా పిటిఎం లో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనడం మంచి శు భపరిణామం అన్నారు. సమాజంలో స్త్రీని గౌరవించడం కోసమే ప్రభుత్వం తల్లికి వందన కార్యక్రమం ఏర్పాటు చేసిందని, తల్లికి వందనం కార్యక్రమంలో జమ అవుతున్న డబ్బుల విషయంపై కార్యక్రమాలు హాజరైన విద్యార్థులకు తల్లిదండ్రులకు వక్తలు వివరించారు. ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు తమ తల్లులకు పుష్ప గుచ్చాలు అందజేసి తల్లుల నుండి దీవెనలు, ఆశీర్వాదాలు పొందారు. ఉపాధ్యాయులు తల్లితండ్రులు ఇలాంటి కలయిక వల్ల విద్యార్థుల చదువు పట్ల అపోహలు పోయి ఆసక్తి కలుగుతుందన్నారు. విద్యార్థులు విద్యపైనే దృష్టి సారించాలని, విద్యార్థులు త్రాగుడుకు, డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోరాదన్నారు. విద్యార్థులు పేరెంట్స్ తో ఫొటో సేషన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. పేరెంట్స్ తో పాఠశాల విద్య అభివృద్ధిపై చర్చ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు విధ్య పట్ల ఆసక్తి చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని, అప్పుడు గ్రామానికి, పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకుని వచ్చే అవకాశాలు ఎక్కువ ఉందన్నారు. విద్య వ్యవస్థ అభివృద్ధికై ప్రభుత్వము ఏటా కోట్ల రూపాయలు నిధులు వెచ్చిస్తుందని, దీని దృష్టిలో పెట్టుకొని మంచిగా విద్య నేర్చుకోవాలన్నారు. విద్యార్థులకు చదువు పట్ల తల్లితండ్రులు ఉపాధ్యాయులతో సంభాషించుకుంటే పిల్లల విద్య ఎలా మెరుగుపడిందో తెలుసుకోవచ్చు అన్నారు. తల్లికి వందనం జమ అయిన తల్లిదండ్రులు పిల్లల చదువుకే ఆ డబ్బులు ఖర్చు పెట్టాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు తల్లితండ్రులచే మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మండలంలో గల సంగడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కూటమి నేతలు జగత్రాయ్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలని రాష్ట్రంలో విద్యా అభివృద్ధికై ప్రభుత్వము కోట్లాది రూపాయలు వెచిస్తుందన్నారు. మండల కేంద్రంలో గల శారద నికేతన్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సిహెచ్ మత్యారాజు ఆధ్వర్యంలో మెగా పీటీఎం ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మండలంలో గల జర్రేల పంచాయతి సెల్లుంపుట్టులో పాఠశాలలో సర్పంచ్ భాగ్యవతి ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు మంచి నడవడిక కలిగి ఉండాలని సూచించారు. కడుతుల మండల పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు గంపరాయి ప్రసాద్ అధ్యక్షతన మెగా పీటిఎమ్ ఘనంగా జరిగాయి. తల్లీదండ్రులతో కలిసి మొక్కలు నాటారు. ఏదేమైనాప్పటికీ మండల వ్యాప్తంగా సుమారుగా 202 పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ 2.0 కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థుల తల్లీ తండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొడా కృష్ణమూర్తి, స్థానిక ఎస్సై జె రామకృష్ణ, ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మి, ప్రకాష్, పి రాజేశ్వరీ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్ టి లు, పేరెంట్స్, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 13 వ వార్డులోపాఠశాలల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేసాలు

- పాల్గొన్న కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జులై 10**:13వ వార్డు శ్రీ కృష్ణాపురం,పైనాపిల్ కాలనీ, రామకృష్ణాపురం, ఆరిలోవ కాలనీ లో గల ఎంపీపీ స్కూల్ లో మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేసాలు పాల్గొన్న కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ మాట్లాడుతూ

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. విద్యాశాఖ మంత్రి లోకేష్. నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు విద్యార్థుల భవిష్యత్తు బాగు కోసం తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణ స్కూల్ కిట్లు,డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం వంటి పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు.

ప్రతి విద్యార్థి విద్య ద్వారా మంచి భవిష్యత్తు సంపాదించుకోవచ్చునని, తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉత్తమ విద్యను అందించడంలో వారి పూర్తి సహాయ సహకారాలు అందించాలని, ఉత్తమ విద్యను అందించడం ద్వారా వారి పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది వేసినట్లేనని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్స్ ముత్యాల నాయుడు,దేవుడు బాబు మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాస్, శ్రీనివాసరావు ప్రసాద్,శ్రీను,రమణమూర్తి, వడిసెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమను చదువుగా మార్చాలి ఉన్నత స్థానాలకు చేర్చాలి

- తొలి గురువులని.వారి అలవాట్లు,నడవడికే పిల్లలపై చాలా ప్రభావం చూపుతుందని
- పిల్లల లక్ష్య సాధనలో తల్లిదండ్రుల తోడ్పాటు చాలా అవసరం
- తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పి.టి.ఎం.లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్టణం, జులై 10** :పిల్లల లక్ష్య సాధనలో తల్లిదండ్రుల తోడ్పాటు చాలా అవసరమని, వారే తొలి గురువులని.. వారి అలవాట్లు, నడవడికే పిల్లలపై చాలా ప్రభావం చూపుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు.

చిన్నారులకు రోజూ ప్రత్యేక సమయం కేటాయించాలని, పాఠశాల నుంచి వచ్చాక కుశల ప్రశ్నలతో వారిని ఉత్తేజపరచాలని సూచించారు. మనసువిప్పి మాట్లాడాలని, వారి మనసులో ఉన్న భావాలను తెలుసుకోవాలని హితవు పలికారు. పిల్లలను మంచి పౌరులుగా తీర్చిది ద్దడంలో గురువులపైన ఎంత బాధ్యత ఉందో.. తల్లిదండ్రులపై కూడా అంతే ఉందని పేర్కొన్నా రు. మెగా పేరెంట్ టీచర్స్ మీటింగుల్లో భాగంగా చినగదలి మండలం తోటగరువు జిల్లా పరిషత్ హైస్కూల్ లో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లల శక్తి సామర్థ్యాలు, లక్ష్యాలు, ఇతర అంశా ల గురించి తెలుసుకోవటం, తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు ఒకరినొకరు అర్థం చేసుకొని చిన్నారులకు బంగారు భవిష్యత్తును అందిం చటమే ఈ పేరెంట్-టీచర్ మీటింగుల ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నిర్వ హించిన ఈ కార్యక్రమం చాలా విజయవం తంగా సాగిందని, ఆయన సూచనల మేరకు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఒక చోట చేర్చి పలు అంశాలపై చర్చించేందుకు అవకాశం కల్పించామని పేర్కొన్నారు.పిల్లలపై ఉన్న ప్రేమను తల్లిదండ్రులు చదువుగా మార్చాలి. వారిని సరైన మార్గంలో నడిపించాలి. అప్పుడే పిల్లలు మంచి వైపు పయనిస్తారు. తల్లిదండ్రు లు ఫోన్ వినయోగానికి దూరంగా ఉండాలి. పిల్లలు బడి నుంచి వచ్చాక వారితో ప్రత్యేకంగా మాట్లాడాలి. వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలి. వారి సందేహాలను నివృత్తి చేయాలి. అప్పుడే వారు మంచిగా రాణిస్తారు. వారికి కష్టంగా ఉన్న సబ్జెక్టులపై ఇష్టం పెరిగేలా వ్యవహరించాలి. చెడుపై మరలకుండా జాగ్రత్త వహించాలి. ఒక జనరేషన్ మారితో ఆటోమేటిక్ గా తర్వాత తరం మారుతుంది. చదువే దేవుడు మనకిచ్చిన వరం. దాన్ని సద్వినియోగం చేసు కొని పిల్లల్ని ఉత్తమ స్థానాలకు చేర్చాలి"అని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు.అప్పటికీ ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది.తనిఖీలో భాగంగా గతంలో తోటగరువు పాఠశాలకు వచ్చాను. అప్పటికీ ఇప్పటికీ ఇక్కడ చాలా మార్పులు వచ్చాయి. చక్కని మైదానం, ప్రహరీ ఉంది. మంచి ఆహ్లాదకర వాతావరణం ఉంది. ఈ రోజు మీతో పాటు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉంది. స్థానిక ఎమ్మెల్యే కూడా పిల్లలకు తాగునీటి ప్లాంట్ సమకూర్చటం సంతోదాయకం. అంతేకాదు ఇక్కడ నుంచి విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి వెళ్లారు. భవిష్య త్తులో మరింత మంది వెళ్లాలి. ఎక్కడ విన్నా తోటగరువు పాఠశాల పేరే వినబడాలి. పిల్లలు చదువుతో పాటు ఆటలు కూడా ఆడాలి. ఆవకాయ బాగుందని దాన్నే తింటూ.. అన్నాన్ని విడిచిపెట్టకూడదు. అదే విధంగా కేవలం చదువే చదువుతూ ఆటలను విస్మరించకూడదు. మీకు ఆకాశమే హద్దు. చక్కగా చదవండి. మంచి పొజిషన్ కు వెళ్లండి" అని కలెక్టర్ అన్నారు.

ప్రయివేటు కంటే ప్రభుత్వ బడుల్లోనే మంచి వసతులు, నిపుణులు,ప్రయివేటు పాఠశాలల కంటే ప్రభుత్వ బడుల్లోనే ఎక్కువ సదుపాయా లు ఉన్నాయని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. చాలా మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారే ఉత్తమ స్థానాలకు చేరుకున్నారంటూ కలెక్టర్, ఇతర అధికారులను పిల్లలకు చూపించి మాట్లాడారు. తోటగరువు పాఠశాలలో తాగునీటికి సంబంధించి సమస్య ఉందని అధికారులు చెప్పారు.. వెంటనే స్పందించి నాకు తోచిన సాయం అందించాను అని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. మంత్రి లోకేశ్ మంచి ఉద్దేశంతో ఈ పేరెంట్ టీచర్స్ మీటింగులు పెట్టిస్తున్నారని, తద్వారా చిన్నారులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆసక్తి, ఇష్టం చూపించే ఏ పని చేసినా విజయం వరిస్తుందని, ఆ దిశగా అందరూ కలిసికట్టుగా పయనించాలని సూచించారు. పిల్లలు మంచిగా చదువుకొని ఉత్తమ పౌరులుగా ఎదిగిన నాడే మాలాంటి వాళ్లకు సంతోషంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీసీ చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారులు, స్థానిక కార్పొరేటర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాలికల మినీ గురుకులంలో ఘనంగా మెగా పేరెంట్స్ డే

విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలపై ప్రేరణ







**చింతపల్లి పెన్ పవర్ జులై 10:** చింతపల్లి మండలంలోని అంజలి శనివారం గ్రామంలో ఉన్న బాలికల మినీ గురుకులం పాఠశాలలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమం శనివారం వైభవంగా జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ కొర్ర బృందావతి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు స్థానిక సర్పంచ్ పేట్ల రాజుబాబు, వైస్ ఎంపీపీ వెంగళరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో, పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులకు, అతిథులకు, అధ్యాపకులకు పుష్పార్చనలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థినులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినుల తల్లిదండ్రులు పాఠశాలలోని సమస్యలపై, అలాగే విద్యార్థినులకు అందించాల్సిన విద్యా బోధన, వారిపై తీసుకోవాల్సిన శ్రద్ధ గురించి పలు సూచనలు చేశారు. దీనికి అనుగుణంగా పాఠశాలప్రధానోపాధ్యాయురాలు వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా విద్యార్థినులకు పలకలు, పెన్సిళ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఇదే వేదికపై ఎంపీపీ నిధులతో నిర్మించిన బోరును సర్పంచ్, వైస్ ఎంపీపీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్, వైస్ ఎంపీపీలు మాట్లాడుతూ,విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఇప్పటి నుంచే చక్కగా చదువుకోవాలని సూచించారు. వారి భవితకు బంగారు బాటలు వేసే దిశగా పలు కీలకసూచనలు చేశారు. అందులోప్రధానంగా ప్రతి విద్యార్థిని స్పష్టమైన లక్ష్యాలనుఏర్పరచుకోవాలని, చిన్ననాటి నుంచే ఏ రంగంలోరాణించాలనుకుంటున్నారో నిర్ణయించుకొని, దానికి అనుగుణంగా కృషి చేయాలన్నారు. కేవలం పరీక్షల కోసమే కాకుండా, జ్ఞాన సముపార్జన కోసం క్రమశిక్షణతోచదువుకోవాలన్నారు. ప్రతిరోజూ నిర్ణీత సమయాన్ని చదువుకు కేటాయించడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని, ఆత్మవిశ్వాసం అనేది విజయం సాధించడానికి తొలి మెట్టనీ, చిన్న చిన్న అపజయాలకు నిరుత్సాహపడకుండా ముందుకు సాగాలనీ విద్యార్థులకుఉత్సాహపరిచారు. లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, సమాజానికి ఉపయోగపడే ఉన్నత వ్యక్తులుగా ఎదగాలని ఈ సందర్భంగా వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచివిద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాజంగి హైస్కూల్ లో మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం



చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి





**చింతపల్లి పెన్ పవర్ జులై 10:**-చింతపల్లి మండలం తాజంగి హైస్కూల్లో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్- టీచర్స్ మీట్ లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలతో స్నేహంగా మెలగాలని అప్పుడే వారిలో ఉన్న న్యూనతా భావం తొలగిపోతుందని చింతపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కోరాబు అనూష దేవి సూచించారు. ఆమె ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లి పేరుతో మొక్కలు నాటారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకుబహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అనూష దేవి మాట్లాడుతూ విద్యార్థులు ఏం చేస్తున్నారన్న విషయం తల్లిదండ్రులకు తెలియాలని చెప్పారు.పిల్లలు పాఠశాలకు వెళ్లి వచ్చిన తర్వాత ఆరోజు ఏం జరిగిందన్న విషయం తల్లిదండ్రులు అడిగి తెలుసుకుని వారితో ఒక స్నేహితుడు మాదిరిగా మెలగాలని చెప్పారు. ఉపాధ్యాయులు కూడా పిల్లలపట్లప్రేమఆప్యాయతలు చూపించి విద్యను బోధించినప్పుడే అత్యుత్తమ విద్యను వాళ్లు పొందగలుగుతారన్నారు. ఒకపక్క స్నేహంగా ఉంటూనే మరోపక్క కాంపిటేటివ్ ప్రపంచానికి తగ్గట్టుగా పిల్లలను సిద్ధంచేయాలన్నారు.ఈవిషయంలోఉపాధ్యాయులు చాలా కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయుల వద్ద పిల్లలు ఎక్కువ సమయం గడుపుతారని వారిగురించి అన్నివిషయాలుకూలంకషంగాఉపాధ్యాయులకుతెలుస్తుందన్నారు. అందుకే వారితో స్నేహంగా ఉంటే వారుఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఉపాధ్యాయులతో సులువుగా పంచుకునే అవకాశంఉంటుందనిఅప్పుడేవాటినిపరిష్కరించవచ్చు అన్నారు. పాఠశాలకు వచ్చేప్రతివిద్యార్థి ప్రతిభావంతులు అయి ఉంటారని వారుఎందులో అత్యుత్తతాత్సారం చేయకూడదన్నారు పిల్లలకుచదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని స్కూల్లో వాటికి కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పాఠశాలలో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తామని అదనపు గదుల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామనిప్రకటించారు.ఈకార్యక్రమంలో తాజంగి సర్పంచ్ వంతల మహేశ్వరి తాజంగి హైస్కూల్ హెడ్మాస్టర్, బి పడాల్ దాసు. ప్రైమరీ, ప్రధానోపాధ్యాయులు :బోనంగిప్రసాద్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కిలో ఝాన్సీ, మాజీ సర్పంచ్ కాంతమ్మ, రామస్వామి, మాజీ ఎంపీటీసీ కోరాబు అంగధరావు, కూటమి నాయకులు లక్ష్మణరావు బోనంగి పడాల్ గిరిజన సంఘము ధనుంజయ్, మరియు పాఠశాల సిబ్బంది. పాల్గొన్నారు

## మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్. సదస్సులో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించిన డాక్టర్ సౌజన్య.



**హుకుంపేట జులై 10 :** మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సదస్సు హుకుంపేట కేంద్రంలో నాలుగు పాఠశాలలో జరగా విద్యార్థులకు గాని వారి తల్లిదండ్రులు గాని ఎటువంటి అనారోగ్య తలెత్తుకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. హుకుంపేటలో ఉన్న పాఠశాలల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.

దూర ప్రాంతంలో వచ్చిన తల్లిదండ్రులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను మరియు వారికి కావలసిన మందులు కూడా అందజేశామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది ఏఎన్ఎంలు

ఎం ఎల్ హెచ్ పి లు. హెల్త్ అసిస్టెంట్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మెగా పేరెంట్, టీచర్లతో ఆత్మీయ సమావేశం







**ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెందుర్తి జనసేన పార్టీ ఎమ్మెల్యే పంచకర్ల**

**పెందుర్తి, పెన్ పవర్, జూలై 10 :** మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ ఆత్మీయ సమావేశంలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు పాల్గొన్నారు. పెందుర్తి నియోజకవర్గం, సబ్బవరం మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరియు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులు భవిష్యత్తు కోసం ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలు మౌలిక సదుపాయాలు పాఠశాలల అభివృద్ధి కొరకు శ్రద్ధ చూపిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్కి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో పిల్లలు యొక్క తల్లిదండ్రులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. స్కూలు పిల్లలతో వారి యొక్క తల్లులకు పాదాభివందనాలు చేశారు. అనంతరం 2024 - 25 సంవత్సరం పదో తరగతిలో ఉత్తమ ఉత్తీర్ణత సాధించిన పిల్లలను సత్కరించి, పాఠశాలలో నిర్వహించిన ఆటలు పోటీలలో గెలుపొందిన తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. ఓపెన్ హౌస్ ఫోటో బూత్ పిల్లలతో కలిసి ఫోటో దిగిన పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు. ఈ యొక్క కార్యక్రమంలో నియోజవర్గ స్పెషల్ ఆఫీసర్ అనిత, మండల స్పెషల్ ఆఫీసర్ రమా మణి, మండల ప్రజా పరిషత్ అధికారి పద్మజా, మండల రెవెన్యూ అధికారి చిన్ని కృష్ణ, మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ లక్ష్మణరావు, రవీంద్ర



పాఠశాల హెడ్మాస్టర్ తిరుపతి రావు, గ్రామ సర్పంచ్ ప్రసాద్ రావు, వైస్ సర్పంచ్ లక్ష్మణరావు, మండల పార్టీ అధ్యక్షుడు కర్రి కనకరాజు, ఇందల వెంకటరమణ, సాలాపు వెంకటేశ్వరరావు, అయితే సింహాచలం నాయుడు, మామిడి లక్ష్మి కొండాజి, బైలపూడి దేవుడి బాబు, సింగంపల్లి శ్రీనివాసరావు ,బయలుపూడి హరి గోపాల్, రాపర్తి కిషోర్, కొరుపోలు రామునాయుడు, బంతి కోళ్ల పద్మ, దొడ్డి సూర్య ప్రకాష, గొర్లి అప్పారావు, ఆర్ఎస్ నాయుడు, తాటిపాముల శేఖర్, కొల్లి కృష్ణ, స్కూల్ చైర్మన్ శంకర్రావు, కంచిపాటి రాంబాబు, పల్లి మంగరాజు, చిత్రాడ శ్రీను, పల్లా రమణ, జెట్టి ప్రసాద, సబ్బవరపు రమణ, కిల్లి వెంకట సత్యనారాయణ, బొడ్డపల్లి సూరిబాబు, పళ్ళ శివ వాకాడ తేజ, గండి నవీన్, కోరుకొండ నాయుడు, మద్దు రమేష్,కోటాన మొదలగు స్థానిక ఉమ్మడి ఎన్ డి ఏ మహా కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.42 లక్షల విలువగల గంజాయి పట్టివేత









- **840 కేజీల గంజాయిని స్వాధీనం**
- **4గురు నిందితులను అరెస్టు చేసిన నక్కపల్లి పోలీసులు**
- **గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులను అభినందించిన ఎస్పీ**

**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 10 :** నలభై రెండు లక్షల రూపాయల విలువగల 840 కేజీల గంజాయిని, ఒక బొలెరో వాహనం, మోటార్ సైకిల్స్, 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని, 4 గురు నిందితులను నక్కపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసు బృందాన్ని అభినందించారు. అనకాపల్లి జిల్లా, నక్కపల్లి, 2025 జులై 9 ఉదయం 8 గంటలకు నక్కపల్లి మండలం, వెదుళ్లపాలెం జంక్షన్ వద్ద గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న నిందితులను అరెస్ట్ చేసి, గంజాయిని నక్కపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. క్రైమ్ నెం.119/2025 యు/ఎస్ 20 (బి)(%ఱఱ%)(సి), 25 ఆర్/డబ్ల్యు 8(సి) ఆఫ్ ఎన్ డి పి ఎస్ యాక్టర్ ద్వారా కేసు నమోదు చేశారు. నక్కపల్లి ఇన్స్పెక్టర్ కె.కుమారస్వామి మరియు ఎస్సై కె.సన్నీబాబుకి రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు, నక్కపల్లి ఎస్సై కె.సన్నీబాబు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందితో నక్కపల్లి మండలం వెదుళ్లపాలెం జంక్షన్ వద్ద వాహన తనిఖీలలో %ుూ%31టిసి7966 నెంబర్ గల బొలెరో వాహనం మరియు రెండు మోటార్ సైకిల్స్ తో పాటు 840 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని నలుగురు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. చింతపల్లి మండలం, మామిడిపాలెం గ్రామానికి చెందిన సుక్రీ అర్జున్ అను వ్యక్తి తన స్నేహితుడైన కొదమ నాగరాజు, పెద్దపేట గ్రామం, రోలుగుంట మండలం, పాంగి అర్జునరావు, పెద్దపేట గ్రామం, రోలుగుంట మండలం, వంతల సురేష్, దేగలపాలెం గ్రామం, చింతపల్లి మండలం, అను వ్యక్తులతో ఒరిస్సాలోని జనబ ప్రాంతంలో గంజాయిని కొనిపించి అక్కడ ఉయ్యాల బ్రిడ్జ్ వద్ద బొలెరో వాహనంలో గంజాయిని, 20 బస్తాలతో లోడ్ చేయించి, ధారకొండ మరియు చింతపల్లి మీదగా డౌనూరు తీసుకువచ్చి, డౌనూరు చెక్ పోస్ట్ కు ముందు పోలీస్ వారికి దొరక కుండా మనుషులతో తోటలలో ఉన్న కాలిబాట ద్వారా మోయించి, మరలా డౌనూరు చెక్ పోస్ట్ దాటిన తరవాత మరలా బొలెరోలో లోడ్ చేయించి, నర్సీపట్నం, తాళ్ళపాలెం మీదగా కర్ణాటకకు తీసుకువెళ్తుండగా నక్కపల్లి మండలం, వెదుళ్లపాలెం జంక్షన్ వద్ద పట్టుకోవడం జరిగినది. పై కేసు దర్యాప్తు జరుగుతుందని, ఈ కేసులో ప్రమేయం ఉన్న ఇతర నిందితులను కూడా పట్టుకోవడానికి ప్రత్యేక టీంను ఏర్పాటు చేసామని




తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు బృందాన్ని అభినందించి ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులను అందజేశారు. ఇటీవలి కాలంలో ఇది అత్యధిక స్వాధీనలలో ఒకటిగా ఉందని పేర్కొన్నారు.

ఈ మీడియా సమావేశంలో అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు మరియు నక్కపల్లి సీఐ కె.కుమార స్వామి, నక్కపల్లి ఎస్సై కె.సన్నీబాబు, ఇతర అధికారులు, మరియు నక్కపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు శక్తి టీం బలోపేతం మంత్రి వంగలపూడి అనిత







**కంట్రోల్ రూమ్, టూ వీలర్స్ ను ప్రారంభించిన హెూంమంత్రి**

**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 10 :** రోడ్డు ప్రమాదాలు, నేరాలు నివారణ మరియు గుర్తింపు, మహిళల భద్రతకు శక్తి టీం బలోపేతం, సీసీటీవీ కంట్రోల్ రూమ్, టూ వీలర్స్ ను హెూం మంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. ఎస్.రాయవరం అడ్డు రోడ్, నక్కపల్లి సర్కిల్ ఆఫీస్లో హెూంమంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక నిధులతో పాయకరావుపేట తాండవ జంక్షన్ నుండి ఎస్.రాయవరం, ధర్మవరం వరకు 100 సీసీ కెమెరాలతో ఏర్పాటైన సీసీటీవీ కంట్రోల్ రూమ్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫిన్వేస్కో క్యాపిటల్ ఇండియా లిమిటెడ్ వారు మహిళల భద్రత కోసం అందజేసిన 10 ఈ-వీ ద్విచక్ర వాహనాలను హెూం మంత్రి చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాల నివారణకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. 32 కిలోమీటర్ల పొడవైన పాయకరావుపేట జాతీయ రహదారిలో సీసీటీవీ వ్యవస్థ ఏర్పాటు చేయడం పోలీసులు సాంకేతికతను వినియోగిస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో క్రైమ్ రేట్ తగ్గిందని, పోలీసులు సమర్థంగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు. యువత సామాజిక మాధ్యమాలను సరైన విధంగా ఉపయోగించుకోవాలని, మత్తుపదార్థాల వలలో పడి జీవితాలను నాశనం చేసుకోకూడదని సూచించారు. తదుపరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ హెూం మంత్రి సీసీటీవీ వ్యవస్థను ప్రారంభించటం వల్ల జాతీయ రహదారిలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, నేరాల అరికట్టుదల కోసం మేము మరింత సమర్థవంతంగా పని చేయగలమని తెలిపారు. మహిళా శక్తి టీమ్ కోసం ఈ ద్విచక్ర వాహనాలు అందించటం వల్ల ర్యాగింగ్, ఈవ్-టీజింగ్ వంటి నేరాల నివారణకు ఉపయోగపడతాయి. బాధితులకు 112 ద్వారా వేగవంతమైన సహాయం అందించడానికి వీటి ద్వారా మాకు అవకాశం లభిస్తుందన్నారు. ప్రజలకు మెరుగైన భద్రత, సేవలు అందించడంలో గౌరవ హెూం మంత్రి గారి సహకారం పట్ల జిల్లా పోలీస్ శాఖ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు,

నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు, మేనేజింగ్ డైరెక్టర్ జక్కంపూడి రవీంద్రబాబు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి, జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు, ఇతర ప్రజాప్రతినిధులు మరియు ఎస్.బి ఇన్స్పెక్టర్ బాల సూర్యరావు, నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ లడ్డా రామకృష్ణ, నక్కపల్లి ఇన్స్పెక్టర్ కుమార్ స్వామి, పాయకరావుపేట ఇన్స్పెక్టర్ అప్పన్న, ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ రావు, నర్సీపట్న టౌన్ ఇన్స్పెక్టర్ గోవిందరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంజీవరావు, ఎస్సైలు విభీషణ రావు, కోటవురట్ల ఎస్సై రమేష్, నర్సీపట్నం రూరల్ ఎస్సై రాజారావు తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షణ విజయవంతానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు

**కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాధరావు**





**సింహాచలం, పెన్ పవర్, జూలై 10 :** గిరి ప్రదక్షణ విజయవంతం చేయడంలో భాగస్వాములైన అధికారులు, సిబ్బంది, సహకరించిన పాత్రికేయుల అందరికీ దేవస్థానం కార్యనిర్వహణాధికారి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. భక్తులే భగవంతునికి ప్రతినిధులు.. అలాంటి భక్తులకు స్వామివారి 32 కిలోమీటర్ల గిరి ప్రదక్షణకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా సౌకర్యవంతమైన వసతులు కల్పించారు. ప్రదక్షిణకు వచ్చే భక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. అందులో భాగంగాఎక్కడ ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి విషయాన్నీ క్షుణ్ణంగా పరిశీలించి, ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సిపి శంకబ్రత బాగ్చీ, దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ డిఎం అండ్ హెచ్ ఓ జగదీశ్వర్ రావు, ఏడీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవో సంగీత్ మాథుర్, వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు, గిరి ప్రదక్షణ విజయవంతం కావడంలో ఎంతగానో సహకరించినందుకు వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర .త్రినాధరావు ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. సహకరించిన మీడియా వారికి ముఖ్యముగా భక్తులు గిరి ప్రదక్షణ చేయుటకు అవసరమైన ప్రణాళికలు ముందుగా తయారు చేసుకొని, అధికారుల అనుమతులు తీసు కొని జిల్లాలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమన్వయ సమావేశంలో తెలిపిన అంశాలను పరిగణలోకి తీసుకుంటూ వివిధ శాఖలను సమన్వయంతో ఏర్పాట్లు చేసుకున్న ఇంజనీరింగ్ అధికారులు వైదిక మరియు సేర్వ్యులర్ సిబ్బంది వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, సేవా వాలంటరీలు సంపూర్ణ సహకారంతో ఒక టీంగా వర్క్ చేయడం ద్వారా ఈ గిరి ప్రదక్షిణ సుమారు ఎనిమిది లక్షలకు పైగా భక్తులు విజయవంతంగా స్వామివారి గిరి ప్రదక్షణ చేయుటకు సహకరించిన పోలీస్ డిపార్ట్మెంట్ కి, వివిధ శాఖల అధికారులు, ఆలయ సిబ్బంది డిప్యూటేషన్ సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చి సహకరించిన మీడియా మిత్రులకు పేరుపేరునా ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ధన్యవాదాలు తెలియజేశారు.

# జడ్పీహెచ్ స్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ కలయిక

**ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు**





**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై :** తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ కలయికలి

కార్యక్రమన్ని గోపాలపట్నం, జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబు పాల్గొన్నారు. ఎమ్మెల్యే గణబాబు చదువుకున్న పాఠశాలపై అభిమానంతో గోపాలపట్నం పాఠశాలలో ఉదయం గం.9ల నుండి మధ్యాహ్నం గం.1 వరకు స్కూల్లో జరుగు వివిధ కార్యక్రమాలలో పాల్గొని, విద్యార్థుల తల్లిదండ్రులతో స్కూల్ సిబ్బంది ఏర్పాటు చేసిన గేమ్స్ ను ప్రారంభించారు. స్కూల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ, పలు ప్రసంగలు, నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా గణబాబు విద్యార్థులను అభినందించి, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, స్కూల్ కమిటీ, కూటమి నేతలు పలువురు పాల్గొన్నారు.